నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వరంగల్
బుధవారం | మార్చి 13, 2024 | www.navatelangana.com

సీసీ కెమెరాలు, బయోమెట్రిక్ పద్ధతిని తక్షణమే ఉపసంహరించుకోవాలి

- సీఐటీయూ జిల్లా కార్యదర్శి ముక్కెర రామస్వామి



నవతెలంగాణ-వరంగల్

సీసీ కెమెరాలు బయోమెట్రిక్ పద్ధతిని తక్షణమే ఉపసంహరించుకోవాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి ముక్కెర రామస్వామి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సీఐటీయూ వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్‌పక్షాన బయో మెట్రిక్ సీసీ కెమెరాల విధానాన్ని ఉపసంహరించుకోవాలని ఏకశిలా పార్కు నుండి వరంగల్ కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీ ద్వారా వెళ్లి అనంతరం అంగన్వాడీ టీచర్లు అండ్ హెల్పర్లు కలెక్టరేట్ ఎదుటధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో రామస్వామి, అంగన్వాడీటీచర్లు, హెల్పర్ యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు రుక్మిణి, రాజేశ్వరిలు మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల్లో సీసీకెమెరాలు బయోమెట్రిక్ విధానాన్ని ప్రవేశ పెట్టొద్దని మమ్మల్ని అవినీతిపరులుగా చిత్రీకరిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇబ్బంది పె ట్టాలని ప్రయత్నం చేస్తుందన్నారు.

ఈ నిర్ణయాన్ని ప్రభుత్వం తక్షణమే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. గతంలో 24 రోజులు సమ్మె సందర్భంగా అంగన్వాడి ఉద్యోగులు మిగిలిన సమస్యలతో పాటు వేసవి కాలంలో ప్రభుత్వ పాఠశాలలతో పాటు సమానంగా అంగన్వాడి కేంద్రాలను బంద్‌పెట్టి మాకు కూడా సెలవులు ఇవ్వాలని ప్రభుత్వం దష్టికి తెచ్చామన్నారు. ఈ సమస్యను పరిశీలించి పరిష్కారం చేస్తామని గత ప్రభుత్వం మంత్రులు హామీ ఇచ్చారు. హామీలు హామీలుగానే మిగిలిపోయాయని అన్నారు.

అనంతరం జిల్లా కలెక్టర్ ప్రావీణ్యకి వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. కార్య క్రమంలో నాయకులు నిర్మల, రేణుక, వి.లక్ష్మి, అనిత, సత్యవతి, ఓదెమ్మ, పద్మ, మంజుల, రాధా, చంద్రమ్మ, రాజా తదితరులు పాల్గొన్నారు.

నర్సంపేట పీఏసీఎస్ చైర్మన్‌పై అవిశ్వాసం

- కోర్టు ఆదేశాలతో ప్రకటన నిలుపుదల..
- చైర్మన్‌పై కాంగ్రెస్ కార్యకర్త చెప్పుతో దాడి..!

నవతెలంగాణ-నర్సంపేట

నర్సంపేట పీఏసీఎస్ చైర్మన్ మురాల మోహన్ రెడ్డిపై మెజార్టీ డైరెక్టర్లు అవిశ్వాసం వ్యక్తం చేశారు. మంగళవారం సొసైటీ కార్యాలయంలో పోలీసు పహారా నడుమ డీసీవో సంజీవరెడ్డి సమక్షంలో అవిశ్వాస సమావేశం నిర్వహించారు. 14 మంది డైరెక్టర్‌లకుగాను 9 మంది అవిశ్వాస తీర్మాణానికి అనుకూలంగా ఓటేశారు. 2/3 వంతు మెజార్టీ పద్ధతిలో డైరెక్టర్‌లు అవిశ్వాసం వ్యక్తంచేశారు. ఈ అవిశ్వాసంపై చైర్మన్ మురాల మోహన్ రెడ్డి నోటీసులు జారీ చేశాక హైకోర్టును ఆశ్రయించారు. డైరెక్టర్‌లు ఇచ్చిన నోటీసులో పేర్కొన్న అంశాలు వాస్తవ విరుద్ధమని అవిశ్వాస సమావేశం రద్దుపర్చాలని కోర్టులో రిట్‌పిటిషన్‌లో కోరాడు. అభ్యంతరాన్ని స్వీకరించి అవిస్వాస ప్రక్రియ సమావేశం యధాతంగా నిర్వహించాలని తదుపరి నిర్ణయాన్ని ఈ నెల 20వరకు కోర్టు తదుపరి విచారణ వెల్లడించే వరకు ప్రకటించవద్దని హైకోర్టు డీసీవోను ఆదేశించింది. మోహన్ రెడ్డిపై అవిస్వాసం నెగ్గినప్పటికీ అధికారులు ప్రకటించలేదు. అవిస్వాస సమావేశం ముగిసాక పలువురు కాంగ్రెస్ కార్యకర్తలు చైర్మన్ మురాల మోహన్ రెడ్డితో గొడవకు దిగారు.

గురిజాల గ్రామానికి చెందిన బండారు మంజుల అనే మహిళ కార్యకర్త ఏకంగా చైర్మన్‌పై చెప్పుతో దాడి చేసిన సంఘటన ఉద్రిక్తతకు దారి తీసి చర్చనీయాంశమైంది.

లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మీ చెక్కుల పంపిణీ



నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 96 మంది లబ్ధిదారులకు రూ.96 లక్షల11వేల136లు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను మంగళవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ బానోతు సింగులాల్, ఎంపీపీ లునావత్ కమల, తహశీల్దార్ టి.వెంకటస్వామి, ఎంపీడీవో ఎం.శంకర్, ఎంపీఓ పాక శ్రీనివాసులు, జడ్పీ కో ఆప్షన్ సభ్యులు సర్వర్, ఎంపీటీసీ మహేంద్ర, ఆర్ఐ మంద భారతి, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

ఎస్సైని కలిసిన బీఆర్ఎస్ నాయకులు

నవతెలంగాణ-పర్వతగిరి

పర్వత గిరి ఎస్సై గా బాధ్యతలు తీసుకున్న గుగులోత్ వెంకన్న ను మంగళవారం స్థానిక ఎంపీటీసీ మాడుగుల రాజు, గోపనపల్లి మాజీ సర్పంచ్ పంజా మహేష్, మాజీ వార్డు సభ్యులు నాగుల బాబు, చిదురు తిరుపతి, దామెర సారంగపాణి, దామెర రజినీకాంత్, జాటోత్ భద్రు నాయక్ తదితరులు మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

ఉద్యమకారులకు ఇంటి నిర్మాణం చేపట్టాలి



నవతెలంగాణ-దుగ్గొండి

ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ ప్రకారం తెలంగాణ ఉద్యమకారులకు ఇంటి స్థలముతో పాటు, ఇంటి నిర్మాణం చేపట్టాలని నర్సంపేట నియోజకవర్గ తెలంగాణ ఉద్యమకారులు మంగళవారం దుగ్గొండి తహసిల్దార్ కు వినతి పత్రం సమర్పించారు. అక్రమ అరెస్టులు, అలచివేతను ఎదుర్కొని తెలంగాణ రాష్ట్రం సాధించేవరకు పోరాడిన ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలంతో పాటు ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బోనగాని రవీందర్, బందెల సదానందం, కూస సుమన్, బైగాని శ్రీనివాస్, సాంబరాజు రాములు, తొగరు ప్రవీణ్ పాల్గొన్నారు.

కార్మికుల పనివేళల్లో మార్పులు చేయాలి

- టీఎండబ్ల్యూఈయూ అధ్యక్షుడు సాంబయ్య



నవతెలంగాణ-వరంగల్

పారిశుద్య కార్మికులకు పని వేళల్లో మార్పులు చేయాలని టీ ఎండబ్ల్యూఈయూ అధ్యక్షుడు సాంబయ్య అన్నారు. వరంగల్ మహా నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయం సీఎంహెచ్‌ఓ ఛాంబర్‌లో మంగళవారం సీఎంహెచ్ ఓ డాక్టర్ రాజేష్‌కు టీఎండబ్ల్యూఈయూ, సీఐటీయూ యూనియన్ల ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత వారం రోజులుగా వరంగల్ నగరంలో ఎండలు తీవ్రత పెరుగుతున్నందున వాతావరణ పరిస్థితులు దృష్టిలో పెట్టుకొని పారిశుధ్య కార్మికులకు ఉదయం 5గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటకు వరకు విధులు నిర్వహించే అవకాశం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ ప్రధాన కార్యదర్శి జన్ను ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

సీఐని కలిసిన నాయకులు

నవతెలంగాణ-ఆత్మకూర్

ఆత్మకూరు మండలం స్థానిక పోలీస్ స్టేషన్‌లో నూతన సీఐగా బాధ్యతలు స్వీకరించిన విక్రాంతి కుమార్‌ను రేగూల రాజేష్, శివ రామ్, కుమారస్వామి, శ్యామ్, వెల్దే లక్ష్మణ్, మార్త కేదారి లు కలిసి శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛంతో శుభాకాంక్షలు తెలియ జేశారు.

లోక్‌సభ ఎన్నికల నిర్వహణకు సన్నద్ధం కావాలి

- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్



నవతెలంగాణ-వరంగల్

త్వరలో జరిగే లోకసభ ఎన్నికలను ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం సజావుగా నిర్వహించేందుకుఅధికార యంత్రాంగం సన్నద్ధం కావాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్ ఆదేశించారు. స్వీప్ కార్యక్రమాల నిర్వహణ, పెండింగ్ ఓటరు దరఖాస్తులు వంటి పలు అంశాలపై ఆయన మంగళవారం జిల్లా కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య, అదనపు కలెక్టర్లు అశ్విని తానాజీ వాఖేడే, సంధ్యారాణి, డిఆర్‌ఓ, ఆర్డీఓలతో కలిసి జిల్లా కలెక్టరేట్ నుంచి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నిక ల అధికారి వికాస్‌రాజ్ మాట్లాడుతూ రాబోయే పార్లమెంట్ ఎన్నికలను కట్టుదిట్టంగా నిర్వహించేం దుకు ప్రతి జిల్లాలో ఎన్నికల ప్రణాళిక తయారుచేసుకోవాలని, ఓటరు జాబితా సవరణ, పోలింగ్ కేంద్రాలు, కౌంటింగ్ ఏర్పాట్లు, ఈవీఎం యంత్రాలు, నామినేషన్ల ప్రక్రియ పోలింగ్ సిబ్బంది శిక్షణ, మొదలగు అన్ని అంశాలతో కూడిన ప్రణాళిక రూపొం దించాలని అన్నారు. ఓటరు జాబితా సవరణ కార్యక్రమంలో భాగంగా పెండింగ్ దరఖాస్తులను ఎన్నికల కమీషన్ మార్గదర్శకాల ప్రకారం పరిష్క రించాలని సూచించారు.

అర్హులైన ప్రతిఒక్కరికి ఓటు హక్కు కల్పించాలని అన్నారు. జిల్లాలోని ప్రతి పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించి అవసరమైన సదుపాయాలు అందుబాటులో ఉన్నాయో లేదో తనిఖీ చేయాలని అన్నారు. ఓటర్ జాబితా సవరణలో భాగంగా మరణించిన వ్యక్తుల, ఇతర ప్రాంతాలకు శాశ్వతంగా తరలి వెళ్లిన వారి ఓటు వివరాలు నిబంధనల ప్రకారం తొలగించాలన్నారు. ఓటరు జాబితాలో వచ్చే మార్పులపై ఎప్పటి కప్పుడు రాజకీయ పార్టీ ప్రతినిధులతో సమావేశం నిర్వహిస్తూ వారికి సమాచారంఅందించాలని, రాజకీయ పార్టీ ప్రతినిధుల సమావేశపు మినిట్స్ కాపీలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని సంబంధిత అధికారులకు ఆయన సూచించారు. నూతన ఓటర్లకు ఓటరు గుర్తింపుకార్డు అందించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని, నూతనంగా మంజూరు చేసిన ఓటర్‌కార్డు వివరాలను వెంటనే సంబంధిత ప్రింటర్లకు అందజేయాలని అధికారులకు సూచించారు. ఎన్నికల షెడ్యూల్‌ను భారత ఎన్నికల కమీషన్ ప్రకటించిన వెంటనే ఎన్నికల ప్రవర్తన నియమావళిని జిల్లాలలో అమలు చేయాలని, దానికి తగినవిధంగా అవసరమైన ఏర్పాట్లు చేసుకోవాలని ఆయన అధికారులకు సూచించారు.

రాబోయే పార్లమెంట్ ఎన్నికల నిర్వహణ కోసం అవసరమైన మేరపోలింగ్ సిబ్బంది సన్నద్ధం చేసుకోవాలని, ఇటీవల జరిగిన బదిలీల నేపథ్యంలో ఎన్నికల నిర్వహణలో పాల్గొనే వివిధ బృందా ల్లోని సిబ్బందికి అవసరమైన శిక్షణ అందించేలా కార్యాచరణ రూపొందించాలని అన్నారు. ఇంటి వద్ద ఓటుహక్కు వినియోగించు కునేందుకు భారత ఎన్నికల కమిషన్ 85 సంవత్సరాల పైగా వద్ధు లకు పోస్టల్ బ్యాలెట్ అవకాశం కల్పించిందని, దీని కోసం ప్రత్యేకంగా సంబంధిత ఓటర్లు దరఖాస్తు చేసుకోవాల్సిఉంటుందని దరఖాస్తు చేసు కున్న ఓటర్లకు ఇంటివద్ద ఓటుహక్కు కల్పించేందుకు ఏర్పాట్ల ప్రణాళిక తయారు చేసుకో వాలన్నారు. పార్లమెంట్ ఎన్నికల నే పథ్యంలో ప్రతి పోలింగ్ కేంద్రం పరిధిలో దివ్యాంగులను మ్యాపింగ్ చేసి పోలింగ్ నాడు వారికి అవసరమైన రవాణా సదుపాయాలను కల్పించాలని, నామినేషన్ దాఖలు ఏర్పాట్లు పక్కాగా చేసుకోవాలని అన్నారు. ఎన్ని కలలో పోలింగ్ టర్న్ ఓటు పెరిగే విధంగా విస్తృతం గా స్వీప్ కార్యక్రమాలు నిర్వహించాలని, జిల్లాలో ఉన్న విద్యా సంస్థల్లో ఎలక్టోరల్ లిటరసీ క్లబ్బులు ప్రారంభించి ఓటు ప్రాముఖ్యత గురించి వివరించాలని, ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో ఓటరు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఓటింగ్ శాతం పెంచేందుకు జిల్లాలో నిర్వహి స్తున్న ఓటర్ అవగాహన కార్యక్రమాలగురించి ఎప్పటి కప్పుడు సామాజిక మాధ్యమాల్లో ఎలక్ట్రానిక్, ప్రింట్ మీడియాలలో ప్రచారం కల్పించాలని అన్నారు.

ఈ వీడియో కాన్ఫరెన్సులో జిల్లా నోడల్ అధికారులు, తహసీల్దార్‌లు, ఎన్నికల పర్యవేక్షకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రెవెన్యూ మేళాలో వినతులు బుట్టదాఖలు..!



- నెలలు గడిచినా పరిష్కారంకాని సమస్యలు
- కార్యాలయాల చుట్టూ తిరుగుతున్న బాధితులు
- నామమాత్రంగా రెవెన్యూ పన్నుల సమస్యల మేళా
- మేళాలో డిసీ స్థాయి అధికారులను నియమించాలి

నవతెలంగాణ-వరంగల్

రెవెన్యూ పన్నుల సమస్యలు పరిష్కరించేందుకు వరంగల్ మహా నగరపాలక సంస్థ ప్రతి బుధవారం బల్దియా ప్రధాన కార్యాలయంలో పన్నుల (టాక్స్) మేళా నిర్వహిస్తోంది. అయితే ఈ మేళాలో నూతన ఇంటి నిర్మాణం, ఇంటి పన్ను, ఇంటిపన్ను సవరణ, ఇంటియజమాని పేరు సవరణ, ఇంటి నెంబర్ సవరణ, ఖాళీస్థలానికి పన్నువిధింపు, ఖాళీస్థలం పన్ను నుండి ఇంటి పన్ను మార్పు తదితర సమస్యలపై నగర ప్రజలు వినతులు సమర్పించుకుంటు న్నారు. కానీ ఆవినతులు మాత్రం బుట్టదాఖలవుతున్నాయి. దరఖాస్తులు సమ ర్పించేందుకు ప్రజలువస్తే కనీసం డిప్యూటీ కమిషనర్ స్థాయి అధికారులు లేక దరఖాస్తుదారులు తీవ్రఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఎన్నిసార్లు వినతిపత్రాలు సమర్పించినా సమస్యలుమాత్రం పరిష్కారం కావడంలేదని ఆరోపిస్తున్నారు. సమస్యల పరిష్కారంకోసం తమ గోడును ఎవరికి చెప్పుకోవాలో అర్థం కాలేక దరఖాస్తుదారులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

గత మున్సిపల్ కమిషనర్ షేక్ రిజ్వాన్‌బాషా ప్రత్యేకంగా రెవెన్యూ మేళాను ఏర్పాటు చేసినప్పటికీ అధికారుల నిర్లక్ష్యం వల్ల ఆచరణకు నోచుకోలేని పరిస్థితి నెలకొంది. సంబంధిత అధికారులు మేళావిషయమై నగర ప్రజలకు తెలియజేయాల్సి ఉండగా వారి నిర్లక్ష్యం వల్ల రెవెన్యూ మేళా ఉంటుందని ప్రజలకు తెలియక మేళా ఉంటుందో, ఉండదోనని దరఖాస్తుదారులు చాలా మంది రెవెన్యూ మేళాకు విముఖత చూపెడుతున్నారు. కాశిబుగ్గ సర్కిల్‌లో ఓ సీనియర్ అసిస్టెంట్, కాజీపేట సర్కిల్‌లో సూపరింటిండెంట్‌ను నియమించి వినతిపత్రాలు స్వీకరిస్తున్నప్పటికీ ఎప్పుడు సమస్య పరిష్కారమవుతుందో తెలియలేని పరిస్థితి నెలకొందని పలువురు దరఖాస్తుదారులు వాపోతున్నారు.

రెవెన్యూ మేళాకు వస్తున్న బాధితుల సమస్యలను తెలుసుకునేందుకు డిప్యూటీ కమిషనర్ స్థాయి అధికారులను ఏర్పాటు చేస్తే సమస్యలు కొంత మేరకు పరిష్కారమవుతాయని పలువురు చర్చించుకుంటున్నారు.

రెవెన్యూ మేళాలో డిప్యూటీ కమిషనర్లను నియమించాలి : సింగారపు బాబు, సీఐటీయూ జిల్లా కోశాధికారి



మున్సిపల్ కార్యాలయంలో రెవెన్యూ పన్నుల సమస్యలను పరిష్కరించేందుకు రెవెన్యూ మేళాలు నిర్వహిస్తున్నప్పటికీ సమస్యలు మాత్రం పరిష్కారం కావడం లేదు. సమస్యలు పరిష్కారం కావాలంటే కాజీ పేట, కాశిబుగ్గ సర్కిల్ పరిధిలో కచ్చితంగా డిప్యూటీ కమిషనర్ స్థాయి అధికారులను నియమించి రెవెన్యూ మేళా నిర్వహించినపుడే సమస్యలు పరిష్కారమవుతాయి.

గత ప్రభుత్వం తప్పిదం వల్లే ప్రజలకు అధిక భారం : ముక్కెర రామస్వామి సీఐటీయూ నాయకులు



గతంలో ఇంటిపన్ను, నీటిపన్ను ఒకేటే బిల్లులో ఉండేది. కానీ ప్రస్తుతం ఇంటిపన్ను, చెత్తపన్ను ఒక బిల్లులో ఒకేనంబర్‌లో ఉండి, మరొక నంబర్‌లో నీటిపన్ను ఉండడం వలన చాలా మంది ఒక ఇంటిపన్ను చెత్తపన్ను చెల్లించిన తరువాత కూడ బిల్లు పెండింగ్‌లో ఉన్నట్లు చూపించడతో బాధితులు అయోమ యంలో పడుతున్నారు.బల్దియా కార్యాలయానికి వెళ్లి అధికారులను అడిగితే నీటిపన్ను చెల్లించలేదని చెపుతు న్నారు. ఇంటి యజమానులు గమనించక పోయేసరికి ఫెనాల్టీ పడుతున్నదని బాధితులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

గత ప్రభుత్వం తప్పిదాల వల్లే చాలా మం దికి అధిక ఫెనాల్టీ భారం పడుతుందని అవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటి కైన ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకుని ఇంటిపన్ను, చెత్తపన్ను నీటిపన్ను ఒకే బిల్లులో వచ్చే టట్లు చూడాలని పలువురు కోరుతున్నారు.

సీఎంఆర్ త్వరితగతిన అందజేయాలి

- జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య



నవతెలంగాణ-వరంగల్

2022-23,2023-24 సీఎంఆర్ త్వరిత గతిన అందజేయాలని వరంగల్ జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య అన్నారు. వరంగల్ కలెక్టరేట్‌లో మంగళవారం జిల్లా రైస్ మిల్లర్ అసోసియేషన్ రైస్ మిల్లర్ లతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో 2022-23లో రబీ సీజన్‌లో ప్యాడికి సంబంధించిన వాటిని లిఫ్ట్ చేసుకుటకు సహకరించాలని కలెక్టర్ తెలిపారు.

దరఖాస్తుల సవరణకై పోటెత్తిన జనం



నవతెలంగాణ-ఖానాపురం

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ఆరుగ్యారంటీ పథకాలలో భాగంగా అర్హులైన ప్రజలను దరఖాస్తు చేసుకోవాలని ప్రభుత్వం సూచించింది. లబ్ధిదారుల నుండి దరఖాస్తుల స్వీకరణ అనంతరం కంప్యూటర్ ఆపరేటర్ల సహకారంతో దరఖాస్తులను ఆన్లైన్లో పొందుపరిచారు. కాగా ఇంకా రాష్ట్రంలో దరఖాస్తులు చేసుకున్నా కానీ లబ్ధి పొందకుండా, తప్పుగా నమోదైన దరఖాస్తుదారులను పరిగణలోకి తీసుకొని ప్రతి మండలానికి జిల్లాస్థాయి నుండి ప్రత్యేక లాగిన్లు అందించి, ప్రజాపాలన కేంద్రాన్ని ఏర్పాటు చేసి దరఖాస్తుదా రుల తప్పులను సవరించాలని ప్రభుత్వం కోరింది. అందులో భాగంగా మంగళవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజా పాలన సేవ కేంద్రానికి మండల ప్రజలు పోటెత్తారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజాపాలన దరఖాస్తు సవరణలో ముఖ్యంగా 200 యూనిట్లు లోబడి కరెంటు బిల్లు వస్తే జీరో కరెంటు బిల్లుల చెల్లింపులకు, గ్యాస్ సబ్సిడీల కోసం వెబ్సైట్లో ప్రత్యేకంగా కేటాయించారు. విద్యుత్ శాఖ అధికారులు గతంలో కరెంటు బిల్లులు లైన్మెన్ ల ద్వారా మీటర్ రీడింగ్ తీసుకునే సమయంలో లబ్ధిదారుల నుండి అవసరమైన జిరాక్స్ ప్రతులను స్వీకరించిన విషయం విధితమే. అయినను దరఖాస్తుదారుల విద్యుత్ బిల్లు సవరణ కాకపోవడంతో ప్రజాపాలన కేంద్రమే చివరి అవకాశంగా భావించి మండల ప్రజలు భారీ ఎత్తున ప్రజాపాలన కేంద్రానికి తరలివచ్చి వారి దరఖాస్తులను సవరించుకుంటున్నారు.

మందుబాబులకు అడ్డాగా గీసుగొండ ప్రాథమిక ఆరోగ్యకేంద్రం







నవతెలంగాణ-గీసుగొండ

మండల కేంద్రంలో పోలీస్‌స్టేషన్‌కి అతి సమీపంలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పరిసరాలు రాత్రి వేళల్లో మందుబాబులు అడ్డాగా మారాయి. ఆరోగ్య కేంద్రానికి ముందు భాగంలో, ఆరోగ్య కేంద్రంలో బీరుబాటిళ్ల దర్శనమిస్తుడడంతో నిత్యం ఆసుపత్రికి వెళ్ళే ఆశవర్కర్లు, పేషెంట్లు అభద్రతకు గురవుతున్నారు. పోలీస్అధికారులు పెట్రోలింగ్ ఏర్పాటు చేసి మందుబాబుల అరాచకాలకు అడ్డుకట్ట వేయాలని ఆశ వర్కర్లు కోరుతున్నారు.


పేరుకుపోయిన చెత్త...

ఆరోగ్య కేంద్రం పేషట్ల రూం పక్కన అట్టపెట్టెలతో చెత్తచెదారం పేరుకుపోయిఅపరిశుభ్రంగా తయారైంది. సంబంధిత వైద్యులు, అధికారులు చూసిచూడనట్లు వ్యవహరించడం పట్ల స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అపరిశుభ్ర పరిసరాలను శుభ్రంచేసి ఆసుపత్రికి వచ్చే రోగుల ఆరోగ్యాన్ని కాపాడే బాధ్యత అధికారులపై ఉంది.

నేటి విద్యార్థులే రేపటి ఉపాధ్యాయులు : ఎంఈఓ

నవతెలంగాణ-నెక్కొండ

మండలంలోని రెడ్లవాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్వయం పరిపాలనా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులే ఉపాధ్యాయులై విద్యాబోధన చేశారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో హెచ్‌ఎం, ఎంఈఓ రత్నమాల మాట్లాడుతూ నేటి విద్యార్థులు భవిషత్ ఉపాధ్యాయులుగా, విద్యా వేత్తలుగా, ఉన్నత స్థాయిలో నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో ధరంసోతు సిద్దు మండల విద్యా శాఖాధికారిగా, పల్లిరడ అంజలి, ప్రధానోపాధ్యాయురాలిగా బాజాలతీ భవాని వ్యవహారించగా, ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు జొన్నల సునీల్ కుమార్, ఉపాధ్యాయులు సురేష్, గౌస్ పాషా, దల్ సింగ్, మమత, హరిత, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



ఇద్దరు క్రీడాకారులకు పతకాలు



నవతెలంగాణ-వరంగల్

వరంగల్ మహా నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయం సమీపంలో ఇండోర్ స్టేడియం లోని ఇద్దరు క్రీడాకారులు బంగారు పతకం, బ్రాంజ్ పతకాలు సాధించారు. హైదరాబాద్‌లో ఈనెల 8 నుండి 11 వరకు జరిగిన, ది గాడియం సబ్ జూనియర్ బాడ్మింటన్ ఓపెన్ ఛాంపియన్ షిప్ ు2024 టోర్నమెంట్ లో గ్రేటర్ వరంగల్ మునిసిపల్ కార్పొరేషన్ బాడ్మింటన్ క్రీడాకారుడు సామల శ్రీచేతన్ శౌర్య అండర్-13 సింగిల్స్ విభాగంలో గోల్డ్ మెడల్ చేజిక్కించుకున్నారు.

అదేవిధంగా మీర్ హుజేర్ హుస్సేన్ బాలుర విభాగంలో అండ ర్11 సింగిల్స్ లో బ్రాంజ్ మెడల్ సాధించాడు. క్రీడాకారుల్ని స్పోర్ట్స్ డైరెక్టర్ శంకర్ లింగం, బాడ్మిం టన్ కోచ్ మాడిశెట్టి శ్రీధర్, సూపర్వైజర్ రవి అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

వరంగల్ పశ్చిమ అభివృద్ధిపై సచివాలయంలో సమీక్ష



నవతెలంగాణ-హన్మకొండ

వరంగల్ పశ్చిమ నియోజకవర్గ అభివద్ధిపై వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి చొరవతో మంగళవారం హైదరాబాద్ సచివాలయంలో జిల్లా ఇంచార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖా, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) రాష్ట్ర అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. కాళోజి కళాక్షేత్రం నిర్మాణ పనులకు అదనపు బడ్జెట్ ఏమైనా అవసరం ఉంటే బడ్జెట్ రిలీజ్ చేసి పనులు వేగవంతం చేయాలని నిర్ణయించారు. అలాగే భద్రకాళి మాడవీధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, స్మార్ట్ సిటీ నిధులను వీలైంత తొందరగా విడుదల చేసి అభివద్ధి పనులకు శ్రీకారం చుట్టాలని పేర్కొన్నారు. హైదరాబాద్ తర్వాత అతి పెద్దనగరం వరంగల్ కాబట్టి పనులను పెండింగ్‌లో పెట్టకుండా అభివద్ధికి ఎలాంటి ఆటంకం కలగకుండా పనులు నిదులు కేటాయించి త్వరిత గతిన పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సెక్రెటరి దాన కిషోర్, ఈఎన్ సి అధికారి శ్రీధర్, సెక్రటేరియట్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రవాహానికి ఎదురీదిన ధీరవనిత సీతక్క



నవతెలంగాణ-సుబేదారి

సిఎంఒ కార్యాలయంలో ప్రముఖ రచయిత, టీజీవో నాయకుడు ఆస్నాల శ్రీనివాస్ రచించిన సీతక్క జీవితచరిత్ర 'రణధీర' పుస్తకాన్ని సిఎం రేవంత్‌రెడ్డి ఆవిష్కరించారు. తెలంగాణ ఆధునిక చరిత్ర నిర్మాణము కోసం జరిగిన విప్లవ, ప్రజాస్వామిక పోరాటాల్లో భాగస్వామిగా ఉండే అరుదైన అవకాశం సీతక్కకు దక్కిందన్నారు. ప్రజలకు మేలు చేసే రాజకీయాలలో రావాలనుకునే వారికి సీతక్క జీవనప్రస్థానం మార్గదర్శిగా నిలుస్తుందన్నారు. రచయిత అస్నాల శ్రీనివాస్ సంక్లిష్ట సంక్షోభాల నుండి సీతక్క ఎదిగిన వైనాన్ని సామాజిక రాజకీయ ధక్కోణంతో విలువైన సమాచారాన్ని అందించాడు అని అన్నారు. ప్రజా పోరాటాలలో తెలంగాణ వీరవనితలు భారత్‌కు దీప శిఖలుగా నిలిచారని ఆ అపురూప వారసత్వం కొనసాగిస్తున్నది సీతక్క అని, ఈ చరిత్రను దృశ్యమానం చేసిన పుస్తకం రణధీర సీతక్క అని, ఇది ఒక కరదీపికలా నిలుస్తుందన్నారు. ప్రభావవంతంగా, ప్రతిభావంతంగా సీతక్క ప్రస్థానాన్ని నమోదు చేసి భవిష్యత్ తరాలకు ఒక నిధిగా ఉండే రీతిలో రాసిన రచయిత శ్రీనివాస్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో పంచాయత్‌రాజ్ , మహిళాభివృద్ధి శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, రచయిత అస్నాల శ్రీనివాస్, సూరపనేని నాగేశ్వర్ రావు, తీగల జీవన్ గౌడ్, సుధాకర్, టిపిసిసి అధికార ప్రతినిధులు డాక్టర్ రియాజ్, అవేలి దామోదర్‌రావు, తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం అధ్యక్షుడు ఏలూరి శ్రీనివాస్, శ్యామ్, రామారావు , సామంతుల శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

'ఇందిరమ్మ' ఇళ్లలో మొదటి ప్రాధాన్యతనివ్వాలి

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ



ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న ఇందిరమ్మ పథకం ఇళ్ల మంజూరులో రజక వృత్తిదారులకు మొదటి ప్రాధాన్యత నివ్వాలని తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కంచర్ల కుమారస్వామి డిమాండ్ చేశారు. మంగళవారం హన్మకొండ రాంనగర్ లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో కల్లేపల్లి బాబు అధ్యక్షతన రజక జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డికి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలుపుతూ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసే పథకాలలో, ఇందిరమ్మ ఇళ్ల మంజూరులో గృహజ్యోతి పథకంలో రజకులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని, రజకుల సమస్యలను పరిష్కరించాలన్నారు. 50 ఏళ్లనిండిన వృత్తిదారులకు రూ.3వేల పెన్షన్ ఇవ్వాలని, వృత్తి చేస్తూ అనారోగ్యంతో చనిపోయిన రజకులకు రూ. 10 లక్షల బీమా ప్రభుత్వం ఇవ్వాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ కార్యవర్గ సభ్యులు రాయరాకుల సబిత, చాపర్తి సంపత్, బొడ్డుపల్లి శ్రీనివాస్, రాగల రాములు, ముప్పు నగేష్, పొన్నం నగేష్, గొల్లపల్లి మొగిలి తదితరులు పాల్గొన్నారు.

క్షతగాత్రులను దొమ్మాటి పరామర్శ

నవతెలంగాణ-పరకాల



ఆటోను లారీ ఢీకొన్న ప్రమాదంలో గాయపడిన పట్టణానికి చెందిన వ్యవసాయ కూలీలను కాంగ్రెస్ పార్టీ నాయకులు దొమ్మటి సాంబయ్య పరామర్శించారు. క్షతగాత్రులైన బొచ్చు సాంబ, బొచ్చు పెద్దలక్ష్మి, జయ, కొమరమ్మలను పరామర్శించి ప్రమాద జరిగిన సంఘటనను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఇటీవల కాలంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రమాదంలో గాయాలైన బొచ్చు చందర్ ను పరామర్శించారు.ఈ కార్యక్రమంలో నాయకులు కొయ్యడ శ్రీనివాస్, కౌన్సిలర్లు పంచగిరి జయమ్మ, రాజు, పసుల రమేష్, నాగరాజు, బొచ్చు ఆనంద్, రఘుపతి గౌడ్, బండి సదానందం గౌడ్, భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్, ఎమ్మెల్యేను విమర్శించే స్థాయి ధర్మారెడ్డికి లేదు

నవతెలంగాణ-పరకాల




కాంగ్రెస్ పార్టీని, ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డిని విమర్శించే స్థాయి, అర్హత మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డికి లేదని మాజీ ఎమ్మెల్యే మొలుగురి బిక్షపతి అన్నారు. మంగళవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పదేళ్ల కాలంలో నియోజకవర్గ వెనుకబాటుకు ధర్మారెడ్డి నాంది పలికారని మండిపడ్డారు. వచ్చే ఐదేళ్లలో ఏ పార్టీ మారకుండా మాజీ ఎమ్మెల్యే ధర్మారెడ్డి ఉంటాడా ? అని విమర్శించారు. రాబోయే లోకసభ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు పోటీ చేసే అభ్యర్థులు లేరని విమర్శించారు. బీఆర్ఎస్ పాలనలోసర్పంచ్‌లను నిండాముంచిన ఘనత ధర్మారెడ్డికి దక్కుతుందన్నారు. 100 రోజుల్లోనే కాంగ్రెస్ ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యా రెంటీ పథకాల్లో ఐదింటిని అమలుపరిచిన ఘనత మన రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డికి దక్కిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ తలుచుకుంటే టిఆర్ఎస్ పార్టీలో ఏ ఒక్క నాయకులు, కార్యకర్తలు మిగలరని వాస్తవాలను మాట్లాడాలని విమర్శించారు. నిరుపేదల సంక్షేమ అభివద్ధి కోసం మహిళల పేరు మీద ఇందిరమ్మ ఇండ్లను ఇవ్వబోతుందని, మహిళల ఆర్థిక అభివద్ధి కోసం వడ్డీ లేని రుణాలను అందిస్తున్న ప్రభుత్వానికి ప్రజలు అభినందిస్తున్నారని అన్నారు.

ఈ సమావేశంలో నాయకులు కటుకూరి దేవేందర్ రెడ్డి, కొయ్యడ శ్రీనివాస్, కౌన్సిలర్ పంచగిరి జయమ్మ ,నాయకులు పసుల రమేష్, రామ్మూర్తి, చంద్రమౌళి, రవి, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

మజీద్, ఈద్గాల వద్ద మౌళిక వసతులు కరువు

నవతెలంగాణ-హన్మకొండ



రంజాన్ మాసం ప్రారంభమైన మసీద్, ఈద్గాల వద్ద కనీస ఏర్పాట్లు కరువయ్యాయని ముస్లింలపై కాంగ్రెస్ ప్రభుత్వానికి ఏమాత్రం పట్టింపులేదని బీఆర్ఎస్ ఉమ్మడి వరంగల్ మైనార్టీ సెల్ అధ్యక్షులు నయీముద్దీన్ అన్నారు. హనుమకొండ బీఆర్ఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మంగళవారం ఆయన మాట్లాడుతూ రంజాన్ పండుగకు ప్రత్యేక నిధులు కేటాయింపు ఎందుకు లేదని ప్రశ్నించారు. ప్రభుత్వం వెంటనే మసీద్, ఈద్గాల వద్ద శుభ్రం చేయించి లైటింగ్, నీటి వసతులను కల్పించాలన్నారు. ఈ సమావేశంలో అఫ్జల్, సలీల్, హఫీద్, పులి రజినీకాంత్, సారంగపాణి,రవీందర్‌రావు, శ్రీధర్, ఉపేందర్, కోటేశ్వర్ ఉన్నారు.

'రైతునేస్తం'ను అన్నదాతలు సద్వినియోగం చేసుకోవాలి

- రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు



నవతెలంగాణ-సుబేదారి

రాష్ట్ర రైతాంగానికి వ్యవసాయరంగంలో ఆధునిక ఆవిష్కరణలు, పద్ధతులపై అన్నదాతలకు అవగాహన కల్పించేందుకు నిర్వహిస్తున్న రైతునేస్తం కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్రవ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. మంగళవారం రైతులకు ఆధునిక పద్ధతులపై అవగాహన కల్పించేందుకు ఈ వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తలు డాక్టర్ సుచరిత వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతుల శ్రేయస్సు కొరకు రైతు వేదికల్లో వీడియో కాన్ఫరెన్స్ విధానం ఏర్పాటు చేసి రైతు నేస్తం అనే కార్యక్రమంలో భాగంగా ప్రతీ మంగళవారం రైతులకు వ్యవసాయ, అనుబంధరంగాల అభివృద్ధి కోసం వివిధ అంశాలపై సంబంధిత శాస్త్రవే త్తల ద్వారా అవగాహన కార్యక్రమం చేప డుతుందని తెలిపారు. అందులో భాగంగా మంగళవారం రామయంపేట రైతు వేదిక నందు రామయంపేట వ్యవసాయ డివిజన్ పరిధిలో గల వివిధ మండలాలకు చెందిన రైతులుడీలర్లు, వ్యవసాయ విస్తరణ, మండల వ్యవసాయ అధికా రులతో సమావేశం నిర్వహించి అవగాహన కార్యక్రమం నిర్వహిం చారు. వివిధ ఉష్ణోగ్రత ప్రభావం వల్ల వివిధ పంటల్లో జరిగేటు వంటి నష్టప్రభావాలను తగ్గించేవిధంగా పలు సూచనలను చేస్తూ రైతుల సందేహాలను తీర్చడం జరిగింది.

సేంద్రియ వ్యవసాయ పద్ధతుల ఆవశ్యకత గూర్చి డాక్టర్ ప్రగతికుమారి మాట్లాడుతూ ప్రస్తుత తరుణంలో సేంద్రీయ సాగు ఆవశ్యకత అదేవిధంగా సేంద్రియ సాగు పద్ధతిలో చేపట్టవలసిన వివిధ యాజమాన్య పద్ధతుల గూర్చి రైతులకు వివరించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ నందు సూచించడం జరిగింది అదేవిధంగా రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి మాట్లాడుతూ రైతుల శ్రేయస్సు కోసం వ్యవసాయ శాఖ ద్వారా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వీడియోకాన్ఫరెన్స్ విభాగాలను ఏర్పాటు చేయడం జరిగిందని ఈ పద్ధతి విధానంలో రైతులు నేరుగా వ్యవసాయ రంగానికి సంబంధించిన ప్రధాన శాస్త్రవేత్తలతో వీడియో కాన్ఫరెన్స్ విధానం ద్వారా తమ సందేహాలను నివత్తి చేసుకోవచ్చని ఇట్లాంటి అవకాశాలను సద్వినియోగ పరచుకోవాలని రైతులకు సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ అవగాహన సదస్సులో హను మకొండ జిల్లా వ్యవసాయ అధికారి రవీందర్‌సింగ్, వ్యవసాయ సంచాలకులు దామోదర్‌రెడ్డి, వ్యవసాయ డివిజన్ పరిధి మండల వ్యవసాయ అధికారులు ఎ.శ్రీలత, వ్యవసాయ విస్తీర్ణ అధికారులు జె. లావణ్య, క్రాంతి, రైతులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఇష్టపడి చదువుకోవాలి

నవతెలంగాణ-శాయంపేట

విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదువుకొని పదో తరగతిలో 10 జీపీఏ సాధించి పాఠశాలకు మంచి పేరు తేవాలని ఎంఆర్ఐ శరత్ కుమార్ అన్నారు. మండలంలోని పత్తిపాక ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు అంబేద్కర్ సామాజిక సేవా సమితి అధ్యక్షుడు గజ్జి సదయ్య పరీక్షప్యాడ్‌ల పంపిణీ చేపట్టగా ఆయన విద్యార్థులకు అందజేశారు. పరీక్ష ప్యాడ్‌లు అంద జేసిన సదయ్యను అభినందించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం మాధవి, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



బిల్లులు చెల్లించాలని మధ్యాహ్న భోజన కార్మికుల నిరసన

నవతెలంగాణ-శాయంపేట



ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు మధ్యాహ్న భోజనాన్ని అందజేస్తున్న నిర్వాహకులకు గత 6నెలలుగా మధ్యాహ్న భోజనబిల్లుల చెల్లింపులు లేక పోవడంతో కార్మికులు మంగళవారం మండల కేంద్రంలోని ఎమ్మార్వోభవనం ముందు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఆం దోళన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా నిర్వాహకురాలు మామిడి రాధమ్మ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో వంట చేస్తున్న భోజనం నిర్వహణ కార్మికులకు మాత్రం సకాలంలో బిల్లులను చెల్లించకపోవడంతో అప్పులు తెచ్చి మధ్యాహ్న భోజనాన్ని వండి పెడుతున్నట్లు తెలిపారు. ప్రభుత్వం స్పందించి ఉచితంగా గ్యాస్ సిలిండర్ సరఫరా చేయాలని, పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సునీత, కట్టమల్లమ్మ శారదమ్మ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మామిడి రాధమ్మ సునీత, కట్ట మల్లమ్మ శారదమ్మ పాల్గొన్నారు.

ఎన్‌పీడీసీఎల్‌లో మహిళల సేవలు వెలకట్టలేనివి : సీఎండీ వరుణ్ రెడ్డి

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



విద్యుత్ శాఖలో మహిళల పాత్ర అద్వితీయమని ఆపరేషన్ విభాగంలో పనిచేస్తున్న మహిళల సేవలు వెలకట్టలేనివని ఎన్‌పీడీసీఎల్ సీఎండి వరుణ్‌రెడ్డి అన్నారు. విద్యుత్ భవన్ కార్పొరేట్ కార్యాలయంలో మంగళవారం అంతర్జాతీయ మహిళ దినోత్సవాన్ని నిర్వహించగా సీఎండీ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ మహిళలకు సహాయ సహకారాలు ఎల్లవేలలా అందిస్తామన్నారు. అన్నిరంగాల్లో మహిళలు దూసుకుపోతున్నారని వారిసేవలు శ్లాఘనియమని కొనియాడారు. ఇటు కుటుంబాన్ని, అటుఉద్యోగం చేస్తు ద్విపాత్రాభినయం చేస్తుందని అన్నారు. పోరాటాలు చేసిన వీర వనితలు ఝాన్సి లక్ష్మిబాయి, రాణిరుద్రమ దేవిలు మనపురిటి గడ్డ మీద పుట్టారని వారి పోరాట పటిమ ప్రతి ఒక్కరిలో ఉండాలన్నారు. కుటుంబం, సమాజంతో పాటు దేశాభివృద్ధిలో మహిళలు వెన్నెముకలాంటి వారని అన్నారు. మహిళా సాధికారతే లక్ష్యంగా కృషి చేయాలన్నారు. ఉన్నత ఆలోచనలు, ఆరోగ్యవంతమైన సమాజం మహిళ ద్వారనే సాధ్యమని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ డైరెక్టర్లు బి. అశోక్‌కుమార్, టి.సదర్‌లాల్, వి.మోహన్‌రావు, వి.తిరుపతి రెడ్డి, జీఎం అన్నపూర్ణ, మహిళ ఉద్యోగులు నాగరాణి, చైతన్య, స్వాతి, సునిత, గంగాజమున, కల్పన, లక్ష్మి, మధుమతి, కవిత, మాధురి, శిరిష తదితరులు పాల్గొన్నారు.

దేశంలో ఐఐటీ, నీట్‌లో ఉత్తమ కోచింగ్ సెంటర్ వైబ్రంట్ అకాడమి

- కోటవైబ్రంట్ అకాడమిక్ డైరెక్టర్ విమల్‌కుమార్ జైస్వాల్



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

దేశంలో ప్రతిష్టత్మాకమైన విద్యాసంస్థలైన ఐఐటి, నీట్, ఐఐఐటి వంటి సంస్థల్లో సీటు సాంధించుటకు బెస్ట్‌కోచింగ్ ఇన్స్టిట్యూషన్ వైబ్రెంట్ అకాడమి అని కోటవైబ్రంట్ అకాడమిల డైరెక్టర్ విమల్ కుమార్ జైశ్వాల్ అన్నారు. మంగళవారం వైబ్రంట్ అకాడామి హన్మకొండ సెంటర్ కార్యాలయ ప్రారంభం సందర్బంగా నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సౌత్ ఇండియాలోనే మొదటి కోచింగ్ సెంటర్ వరంగల్లో ప్రారంభించడం జరిగిందన్నారు. ఏడుగురు డెరెక్టర్స్, అకాడమిషన్స్- ఐఐటి బుక్స్ ఆథార్స్ ఆధ్వర్యంలో ఈ సంస్థ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతిష్టాత్మాకమైన ఐఐటీ జేఈఈలో ఆల్ ఇండియా 1 నుండి 10 ర్యాంకులను సాధించినటువంటి సంస్థగా పేరుందిందని తెలిపారు. ఐఐటిలో ప్రతిసంవత్సరం వస్తున్న మార్పులకు అనుకూలంగా విద్యా బోధన చేసిన ట్లయితేనే ఐఐటీ జేఈఈలలో మంచి ఫలితాలు సాధిస్తారన్నారు. తమ సంస్థలో జరిగిన వేల మంది విద్యార్థులు ఐఐటి, నీట్, ఐఐఐటీల్లో మంచి స్థాయిలో ఉన్నారని తెలిపారు.ప్రతి పోగ్రాం కూడా కోటా రాజస్థాన్ సెంట్రల్ ఆఫీస్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని వారు పేర్కొన్నారు.

కోట సెంట్రల్ ఆఫీస్ జనరల్ మేనేజర్ అనిల్ ఫతక్ మాట్లాడుతూ విద్యార్థులు చక్కటి పాఠ్యపుస్తకాలను, పరీక్ష పేపర్లను, డిపిపీ లను, అకాడామిక్ ప్లానింగ్ అంతకూడా కోటా నుండి అందించడం జరుగుతుందని వారు పేర్కొన్నారు. హన్మకొండ సెంటర్ డైరెక్టర్ చిట్టేటి రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి వరంగల్ జిల్లాలో మంచి అకాడమిడేషన్, సీనియర్ కోటా ఫ్యాకల్టి ఆధ్వర్యంలో మంచి విద్యను అందించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హన్మకొండ సెంటర్ అకాడమిక్ హెడ్ పులి శ్రీనివాస్‌గౌడ్, కో-ఆర్డినేటర్ రాము, గుమ్మడి, సెంటర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విద్య, పోషకాహార ఆవశ్యతకను వివరించాలి

- హనుమకొండ అదనపు కలెక్టర్ రాధికగుప్తా



నవతెలంగాణ-సుబేదారి

ఆరవ రాష్ట్రీయ పోషణ పక్షం -2024 కార్యక్రమాన్ని ఈ నెల 9 నుండి 23 వరకు దేశ వ్యాప్తంగా నిర్వహిస్తున్న క్రమంలో భాగంగా మంగళవారం రోజున సమీకత జిల్లా అధికారుల కార్యాలయ సముదాయంలో పోషణ పక్వాడ గోడ పత్రికను అదనపు కలెక్టర్ రాధికాగుప్తా ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి విద్య ప్రాముఖ్యత, పోషకాహార ఆవశ్యకత గురించిన అవగాహనా కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి కే.మధురిమ, సూపరింటెండెంట్ లక్ష్మి కాంత్ రెడ్డి, ఎక్స్టెన్షన్ అధికారి వి. సింధురాణి, పోషణ అభియాన్ డిస్ట్రిక్ట్ కో-ఆర్డినేటర్ టి.సుమలత, సూపెర్వైజర్ కవిత, పోషణ అభియాన్ డీపీఏ స్వాతి, బ్లాక్ కో ఆర్డినేటర్ ప్రీతి తదితరులు పాల్గొన్నారు.

ఓటు హక్కును వినియోగించుకోవాలి

- శాయంపేట ఎంపీడీవో ఫణీచంద్ర

నవతెలంగాణ-శాయంపేట



ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరు ఎన్నికలలో ఓటు హక్కును వినియో గించుకొని, ప్రజలకు సేవచేసే నాయకులను ఎన్నుకోవాలని ఎంపిడిఓ ఫణీచంద్ర అన్నారు. మండల కేంద్రంలోని సురేఖ మండల సమాఖ్య సమావేశ మందిరంలో మంగళవారం నెహ్రూయువ కేంద్ర వరంగల్ ఆధ్వర్యంలో ఎన్వైకే వలంటీర్ లకావత్ సునీల్ ఆధ్వర్యంలో ఓటు హక్కు వినియోగంపై అవగాహన కార్యక్రమం నిర్వహించగా ముఖ్యఅతిథిగా ఎంపీడీవో పాల్గొని ఓటు హక్కు ఆవశ్యకతను వివరించారు. పంచాయతీ కార్యదర్శులు గ్రామాల్లోని ప్రజలకు, ఈజీఎస్ సిబ్బంది ఉపాధి కూలీలకు ఓటుహక్కుపై అవగాహన కల్పించాలన్నారు. అనంతరం ఓటు హక్కుపై అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ సమావేశంలో ఎంపీఓ రంజిత్ కుమార్, ఏపీఓ కీర్తి అనిత, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

బాధితుడికి సెల్ ఫోన్ అప్పగింత

నవతెలంగాణ-శాయంపేట



ఆర్టీసీ బస్సు ప్రయాణంలో సెల్ఫోన్ పోగొట్టుకొని, పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడంతో ఐటీ కోర్ సహాయంతో ట్రేస్ చేసి పట్టుకొని బాధితునికి సెల్ఫోన్ అప్పగించినట్లు ఎస్సై దేవేందర్ తెలిపారు. ఎస్సై కథనం ప్రకారం శాయంపేట గ్రామానికి చెందిన మీసేవ నిర్వాహకుడు మామిడి ప్రమోద్ బస్సు ప్రయాణంలో ఇటీవల తన సెల్ఫోన్ పోగొట్టుకున్నాడు. శాయంపేట పోలీస్ స్టేషన్ లో మొబైల్ ఫోన్ పోయిందని పోలీసులకు విన్నవించుకోగా, ఈ కాప్స్ రైటర్ కే. రతీష్ సీఈఐఆర్ అప్లికేషన్ గురించి వివరించి, అందులో మొబైల్ వివరాలు అప్లై చేయడంతో ఐటీ కోర్ సహాయంతో మొబైల్ లో ట్రేస్ చేసి పట్టుకున్నట్లు తెలిపారు. దొరికిన సెల్ ఫోనును బాధితుడు ప్రమోద్ కు మంగళవారం ఎస్సై దేవేందర్ అప్పగించారు.

పోయిన మొబైల్ ఫోన్ దొరకబట్టి తిరిగి అప్పగించినందుకు ప్రమోద్ పోలీసులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

మైనారిటీ విద్యా సంస్థల్లో అడ్మిషన్ల గడువుపెంపు

- జిల్లా మైనారిటీ సంక్షేమశాఖ అధికారి మేన శ్రీను

నవతెలంగాణ-సుబేదారి

మైనారిటీ విద్యా సంస్థలలో అడ్మిషన్ల గడువు ఈ నెల31 వరకు పొడిగించినట్లు జిల్లా మైనారిటీ సంక్షేమశాఖ అధికారి మేనశ్రీను తెలిపారు. మైనారిటీ గురుకుల పాఠశాల/కళాశాలలలో 2024-25 సంవత్సరానికి గాను ప్రవేశాలకు దరఖాస్తులు మార్చి 31 వరకు ఆహ్వానిస్తున్నామని డిడబ్ల్యూఓ తెలిపారు. తెలంగాణా మైనారిటీస్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్ సొసైటి ఆధ్వర్యంలో నిర్వహించబడే జిల్లాలోని నాలుగు (4) తెలంగాణా మైనార్టీ గురుకుల పాఠశాల్లో, 4 గురుకుల కళాశాలల్లో ఇంగ్లిష్ మీడియంలో ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. 5వ, 6వ,7వ, 8వ తరగతుల్లో బ్యాక్‌లాగ్ ఖాళీలు, ఇంటర్మీడియేట్‌లో కళాశాలలో చేరే అర్హులైన విద్యార్థులు **www.tmreis.telangana.gov.in** వెబ్‌సైట్‌లో దరఖాస్తు వివరాలు నమోదు చేసుకోవాలని కోరారు.

విద్యార్థి నేతపై కేసు సమంజసం కాదు

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ



హనుమకొండ పరిధిలోని భీమారంలో గల బీసీ బాలికల స్టూడెంట్ మేనేజ్మెంట్ హాస్టల్‌లో జరుగుతున్న అవినీతి అక్రమాలను వెలికితీయడానికి విద్యార్థి సంఘం నాయకులు ఆర్టిఐ ద్వారా సంబంధిత బీసీ సంక్షేమ శాఖను సంబంధిత శాఖ వివరాలు కోరిన ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘం నాయకుడిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదుపై సమగ్ర విచారణ జరిపించాలని వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. అనంతరం హాస్టల్ అవినీతిపై హన్మకొండ జిల్లా జాయింట్ కలెక్టర్ వెంకట్ రెడ్డికి ఫిర్యాదు చేయడం జరిగింది. దీనిపై సంబంధిత బీసీ సంక్షేమ శాఖ విచారణ జరుపుతున్న తరుణంలోనే హాస్టల్ వార్డెన్ రేణుకుంట్ల ప్రియాంక తన అవినీతి, అక్రమాలు బయటపడతాయనే ఉద్దేశంతో తన అవినీతి అక్రమాలను కప్పిపుచ్చుకోవడానికి ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి భాషా బోయిన సంతోష్‌పై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టడం సమంజసంకాదన్నారు. మంగళవారం వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో హన్మకొండ ఏసిపి కే.దేవేందర్ రెడ్డి కి భాష బోయిన సంతోష్‌పై హాస్టల్ వార్డెన్ రేణుకుంట్ల ప్రియాంక పెట్టిన ఎస్సీ ,ఎస్టీ అట్రాసిటీ కేసు పై సమగ్ర విచారణ జరుపాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో వామపక్ష విద్యార్థి సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ నాయకులు పిడిఎస్‌యు ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి మొగిలి వెంకట్ రెడ్డి, ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు వేల్పుల చరణ్, బి. నరసింహారావు, మాలోత్ రాజేష్ నాయక్, నాయకులు వినయ్, రాజేష్, రాకేష్‌లు పాల్గొన్నారు.

సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం



నవతెలంగాణ-తరిగొప్పుల

ఆరు గ్యారంటీ పథకాలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ కాంగ్రెస్, అధికారంలోకి వచ్చిన ప్పటి నుంచి ఒక్కొక్కటిగా ఇచ్చిన గ్యారంటీలను సీఎం రేవంత్ రెడ్డి నెరవేర్చుకుంటూ వస్తున్నారని కాంగ్రెస్ మండలాధ్యక్షులు యాదగిరిగౌడ్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ కూడలి లో కాంగ్రెస్ మండలాధ్యక్షుడు వగలబోయిన యాదగిరి గౌడ్ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నందుకు కృతజ్ఞతగా పాలాభిషేక చేపట్టడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో డీసీసీ జిల్లా ఇన్‌చార్జి గంగం నరసింహారెడ్డి, ఎంపీటీసీ మధుసూదన్ రెడ్డి, శివన్న, లూకా, సంపత్ యాదవ్, రవి, వీరన్న, ఐలయ్య, రమేష్ గౌడ్, నరసింహులు గౌడ్, జోసఫ్, సృజన్ కుమార్, నవీన్, పాషా, రాజు పలు గ్రామ శాఖ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

సీపీఎం నాయకులు సుంచు విజేందర్ అరెస్ట్



నవతెలంగాణ-జనగామ

సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు సుంచు విజేందర్‌ను జనగామ పోలీసులు అక్రమంగా అరెస్టు చేశారు.మంగళవారం ఉదయం విజేందర్‌ను అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌కు తీసుకువచ్చారు. జిల్లాలోని బచ్చన్నపేట మండల కేంద్రం 74సర్వే నెంబర్లో ఇండ్లులేని నిరుపేదలతో గుడిసెలువేయిస్తున్నారని ముందస్తుగా విజేందర్‌ను అరెస్ట్ చేసినట్లుగా తెలుస్తుంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీసులు అక్రమంగా అరెస్టు చేయడం శోచనీయం నియమన్నారు. నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాలు పోరాటాలు చేస్తున్న సీపీఎం నాయకులను పోలీసులు అరెస్టు చేయడం అప్రజాస్వామికమన్నారు. కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇలాంటి ముందస్తు అరెస్టులు చేయడం సరైంది కాదన్నారు. ఇప్పటికైనా అన్యాక్రాంతమవుతున్న ప్రభుత్వ భూములను జిల్లా అధికారులు కాపాడి అర్హులైన ఇల్లు లేని నిరుపేదలకు పంచాలని వారు కోరారు.



ప్రారంభానికి నోచుకోని లింక్ లిఫ్ట్ కాలువలు

- ఎమ్మెల్యే స్పందించాలి : సీపీఐ (ఎం)

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

కోట్లు కేటాయించిన లింకు లిఫ్ట్ కాలువలు ప్రారంభానికి నోచుకోలేదని సీపీఐ(ఎం) పార్టీ చిల్పూర్ మండల కార్యదర్శి సాదం రమేష్ డిమాండ్ చేశారు. మండలంలోని క్రిష్టాజీగూడెం గ్రామంలో మంగళవారం మండలకమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ లిఫ్ట్ ఇరిగేషన్ పనులను వెంటనే ప్రారంభించి ఎండిపోతున్న వరి పంటలను కాపాడేలా ఎమ్మెల్యే కడియం స్పందించాలని డిమాండ్ చేశారు. మండలంలోని 17 గ్రామాలకుచుట్టూ రిజర్వాయర్లు, గ్రామాల మధ్యలో నుంచి మల్లన్నగండి రిజర్వాయర్‌లోకి పైపులైన్ ఉన్నప్పటికీ మండలంలో వరి పంటలు ఎండుతున్నాయని వాపోయారు. నాటి మంత్రి కేటీఆర్ వేలేరులో జరిగిన సమావేశంలో లింక్ లిఫ్టలతో వ్యవసాయనికి సాగునీరు అందించే దిశగా రూ. 104 కోట్లు ప్రకటించినప్పటికీ ఎక్కడా పనులు జరగలేదన్నారు. జనగామ ఎమ్మెల్యే పల్లా స్వగ్రామం సోడశపల్లి, అలాగే మల్లికుదుర్ల, పీచర గ్రామాలకు సాగునీరు అందుతుందని,ఏడాది దాటిన మల్లన్న గండి ద్వారా లింగంపల్లి, శ్రీపతిపల్లి, మల్కాపూర్, కొండాపూర్‌తో పాటు నష్కల్, వంగాలపల్లి తదితర గ్రామలకు సాగునీరు అందక పంట పొలాలు ఎండిపోతున్నా పాలకులు పట్టించుకోవడం లేదన్నారు. ఎమ్మెల్యే కడియం శ్రీహరి తక్షణమే స్పందించి, నష్కల్ లిఫ్ట్ పనులు ప్రారంభించి సాగునీరు అందించి, రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సాదం పరమేష్, ఊరడి రవి, ఊరడి మల్లయ్య, నారబోయిన బిక్షపతి, సాదం రామరాజు పాల్గొన్నారు.



రైతులకు సాగునీరు అందించాలి

- బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ధర్నా రాస్తారోకో

నవతెలంగాణ-పాలకుర్తి

రైతులు సాగు చేసుకున్న పంటలకు సాగునీరు అందించి రైతులను ఆదుకోవాలని ఎంపీపీ నల్ల నాగిరెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పసునూరి నవీన్ ఆధ్వర్యంలో రైతులు సాగు చేసుకున్న పంటలకు సాగునీరు అందించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం మండల కేంద్రంలో గల రాజీవ్ చౌరస్తాలో ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ నల్ల నాగిరెడ్డి మాట్లాడుతూ సాగునీరు లేక రైతులు పండించే పంటలు ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. సకాలంలో సాగునీరు అందించి పంటలను కాపాడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఫ్లోర్ లీడర్ శ్రీనివాసరావు, జిల్లా కోఆప్షన్ సభ్యులు ఎండి మదర్, పాలకుర్తి సొసైటీ చైర్మన్ బొబ్బల అశోక్ రెడ్డి, ఐలమ్మ మార్కెట్ మాజీ చైర్మన్ ముస్కు రాంబాబు, పాలకుర్తి మాజీ సర్పంచ్ వీరమనేని యాకాంతరావు, టిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి మాచర్ల ఎల్లయ్య, మండల ఉపాధ్యక్షులు పోగు శ్రీనివాస్‌లతో పాటు బిఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

రేవంత్ రెడ్డి నాయకత్వం వర్ధిల్లాలి...

టిఆర్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నా, రాస్తారోకోలో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేయడంతో బీఆర్ఎస్ కార్యకర్తలు ఒక్కసారిగా అవాక్కయ్యారు. రైతు సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం పాటుపడుతుందని చాటి చెప్పడానికి ఈ నినాదాలే నిదర్శనమని పలువురు అభిప్రాయపడుతున్నారు.

ఇంటర్ పరీక్షలకు 3172 మంది హాజరు

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

జిల్లా వ్యాప్తంగా 18 పరీక్ష కేంద్రాల్లో మంగళవారం జరిగిన ఇంటర్మీడియట్ పరీక్షలకు 3224 మంది హాజరు కావాల్సి ఉండగా 52 మంది విద్యార్థులు గైర్హాజరు కాగా 3172 మంది విద్యార్థులు పరీక్ష రాసినట్లు ఇంటర్మీడియట్ జిల్లా అధికారి భైరు శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. ఒకేషనల్ విభాగంలో 1109 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 47 మంది గైర్హాజరయ్యారని 1062 మంది పరీక్షకు హాజరైనట్లు ఆయన పేర్కొన్నారు.

విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ



నవతెలంగాణ-జనగామ

మండలంలోని వెంకిర్యాల గ్రామం ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు శ్దుడల రమేష్ అధ్యక్షతన స్వయం పరిపాలన దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించుకున్నారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు దూడల రమేష్ స్వపరిపాలన విద్యార్థుల్లో సృజనాత్మకత,నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయన్నారు. డీఈవోగా కె. ఆదిల్, హెడ్ మాస్టర్‌గా జి.విషిత, పిఇటిలుగా సిహెచ్.సాయి కృష్ణ, వరుణ్ తేజ్, అటెండర్‌గా జి.చరణ్, ఉపాధ్యాయులుగా జాహ్నవి, వర్షిత,కావ్య శ్రీ, హర్షవర్ధన్ అక్షయ, లవన్, మనుషా, శ్రీజ వ్యవహరించారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నల్లా లలిత, బి.విద్యారాణి, వి.స్రవంతి, జగదాంబ, స్వరూప, ఆయాలు ఎలేంద్ర, లక్ష్మి, సునీత తదితరులు పాల్గొన్నారు.

సోషల్ మీడియా కో-ఆర్డినేటర్‌గా క్రాంతి



నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

కాంగ్రెస్ జనగామ జిల్లా సోషల్ మీడియా కో-ఆర్డినేటర్‌గా దాసరి క్రాంతిని నియమిస్తూ మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. సోషల్ మీడియా విభాగానికి కొత్త జిల్లా కోఆర్డినేటర్ల నియామకానికి టీపీసీసీ సోషల్ మీడియా చైర్మన్ ఆమోదం తెలిపారని క్రాంతి తెలిపారు. అదే సమయంలో మునుపటి జిల్లా కోఆర్డినేటర్లను తొలగించినట్లు పేర్కొన్నారు. అవుట్‌గోయింగ్ కోఆర్డినేటర్‌ల అంకితభావాన్ని మేము అభినందిస్తున్నట్లు చెప్పారు.ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు తమ వంతు కృషి చేస్తామని క్రాంతి ఈ సందర్భంగా చెప్పారు.

నేటి నుండి ఉచిత శిక్షణ తరగతులు

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

గ్రూప్-1 ఉచిత శిక్షణ తరగతులు నేటి నుండి ప్రారభించనున్నామని స్టడీ సర్కిల్ డైరెక్టర్ డాక్టర్ ఎంపివి ప్రసాద్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రాష్ట్ర వెనుకబడిన తరగతుల ఉద్యోగ, నైపుణ్య అభివృద్ధి, శిక్షణ కేంద్రం బిసి స్టడీ సర్కిల్ జనగామ జిల్లా ఆధ్వర్యంలో తరగతులు ప్రారంభం కానున్నట్లు, వరంగల్, హనుమకొండ, జయశంకర్ భూపాలపల్లి, మహబూబాబాద్, జనగామ జిల్లాకు చెందిన విద్యార్థులు దరఖాస్తు చేసుకున్నారని, డిగ్రీ మార్కుల ఆధారంగా ఎంపిక చేయడం జరిగిందని, దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు నేరుగా స్టడీ సర్కిల్‌లో ఉదయం 10గంటలకు హాజరు కావాలని ఆయన కోరారు.వివరాలకు 0870-2571192, 040-2407118, 040-277077929 ద్వారా సంప్రదించాలని ఆయన కోరారు.

మాజీ మంత్రి నిర్లక్ష్యం... రైతులకు శాపం...

- కాంగ్రెస్ ప్రభుత్వంపై బురదజల్లే కుట్ర
- సాగునీరు అందించి పంటలను కాపాడుతాం
- పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి,
- నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి

నవతెలంగాణ-పాలకుర్తి

పాలకుర్తి నియోజకవర్గంలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు నిర్లక్ష్యం రైతులకు శాపంగా మారిందని, ఎర్రబెల్లి నిర్లక్ష్యం కారణంగానే నియోజకవర్గంలో రైతులకు సాగు నీటితిప్పల తప్పడం లేదని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి,కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డిలు విమర్శించారు. మంగళవారం మండల కేంద్రంలో మిషన్ భగీరథ కార్యాలయం గెస్ట్ హౌస్‌లో దేవాదుల, ఎస్సారెస్పీ అధికారులతో సాగునీటిపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారుమాట్లాడుతూ పాలకుర్తి,దేవరుప్పుల మండలాలకు సాగునీరు అందించే కాలువలను మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఎందుకు మరమ్మత్తులు చేయించలేదని ప్రశ్నించారు. రైతుల ఓట్లు దండుకునేందుకు రైతులను మోసం చేసి వేసవి సమయంలో రైతులు సాగునీరు వద్దని మొరపెట్టుకున్న అధికార దాహంతో సాగునీరు అందించి ఇప్పుడు సాగునీటి తిప్పల వచ్చే విధంగా వ్యవహరించారని విమర్శించారు. 15 సంవత్సరాలు నియోజకవర్గాన్ని పాలించినప్పుడు రైతుల పంటలు ఎండిపోయిన విషయం గుర్తుకు రాలేదా..? అని ప్రశ్నించారు. పదేళ్ల తప్పులను తప్పించుకోవడానికి టిఆర్ఎస్ కాంగ్రెస్ ప్రభుత్వంపై బురదజల్లే కుట్ర చేస్తుందని, మాజీ మంత్రి కుట్రలను తిప్పి కొట్టేందుకు పాలకుర్తి నియోజకవర్గం ప్రజలు, రైతులు సిద్ధంగా ఉన్నారని స్పష్టం చేశారు. రైతులు సాగు చేసుకున్న పంటలకు సాగునీరు అందించి పంటలను కాపాడుతామని హామీ ఇచ్చారు. మాజీ మంత్రికి మతిభ్రమించి రైతులను రెచ్చగొడుతున్నాడని, జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సహకారంతో పాలకుర్తి, దేవరుప్పుల మండలాల రైతుల పంటలను కాపాడేందుకు యుద్ధ ప్రాతిపదికన దేవాదుల నీటిని విడుదల చేయించామని తెలిపారు. పదేళ్ల టిఆర్ఎస్ పాలనలో పాలకుర్తి, చెన్నూరు రిజర్వాయర్లను ఎందుకు పూర్తి చేయలేదని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను పట్టించుకోవడం లేదని ఆరోపించడాన్ని వారు ఖండించారు. అధికారులు తమ పద్ధతులను మార్చుకొని రైతు సంక్షేమం కోసం పాటుపడాలని సూచించారు. స్టేషన్‌ఘన్పూర్ మండలం బోయిని గూడెం వద్ద దేవాదుల ప్రధాన కాలువతో పాటు 4 ఎల్ కెనాల్‌కు గేట్లు పెట్టేందుకు చర్యలు చేపడతామని తెలిపారు. గేట్లు పెట్టడం వల్ల రైతులందరికీ సమన్యాయం జరుగుతుందని సాగునీరు సకాలంలో అందుతుందని తెలిపారు. సమస్యను గుర్తించి కెనాలపై మరమ్మతు చర్యలు చేపడతామని తెలిపారు. నియోజకవర్గంలోని రైతులు ఆందోళన చెందరాదని రైతుల పంటలను కాపాడుతామని భరోసా ఇచ్చారు. అనంతరం స్టేషన్‌ఘన్పూర్ రిజర్వాయర్‌తో పాటు చాగల్లు, బోయినిగూడెం వద్ద దేవాదుల ప్రధాన కాలువ, 4 ఎల్ కెనాల్‌ను పరిశీలించి పూజలు చేశారు. రైతుల పంటలను కాపాడేందుకే దేవాదుల సాగునీరును



విడుదల చేయించామన్నారు.ఈకార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, మండలాధ్యక్షుడు గిరగాని కుమారస్వామి గౌడ్, కాంగ్రెస్ పాలకుర్తి మండల ఇన్చార్జి హనుమాండ్ల తిరుపతిరెడ్డి, తొర్రూరు సొసైటీ మాజీ చైర్మన్ కాకిరాల హరి ప్రసాద్‌రావు, కొడకండ్ల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎర్రబెల్లి రాఘవరావు, ఆలయ కమిటీ మాజీ చైర్మన్ చిలివేరు కృష్ణమూర్తి, కాంగ్రెస్ మహబూబాబాద్, జనగామ జిల్లా నాయకులు జాటోత్ నెహ్రూ నాయక్, బొమ్మగాని భాస్కర్ గౌడ్, కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు జలగం కుమార్, మాజీ సర్పంచులు పసులాది వెంకటేష్, మాచర్ల పుల్లయ్య, తిగారం మాజీ ఉపసర్పంచ్ మొగుల్ల కుమార్ గౌడ్, కాంగ్రెస్ అనుబంధ సంఘాల మండల అధ్యక్షులు లావుడియా భాస్కర్ నాయక్, ఐలేష్ యాదవ్, గాదెపాక భాస్కర్, హరీష్, పాలకుర్తి పట్టణాధ్యక్షుడు కమ్మగాని నాగన్న గౌడ్, నాయకులు సంపత్ రమేష్ లక్ష్మణ్, దేవాదుల, ఎస్ఆర్ఎస్పి అధికారులు పాల్గొన్నారు.

స్టేషన్‌ఘనపూర్ : పాలకుర్తి నియోజకవర్గ పరిధిలో పాలకుర్తి, దేవరుప్పుల,మండలాల్లోని రైతులకు సాగునీరు అందించేందుకు కృషి చేస్తానని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి భరోసా ఇచ్చారు. మంగళవారం స్టేషన్‌ఘనపూర్ మండలంలోని చాగల్లు, బోయినిగూడెం వద్ద లింగాలఘనపూర్ నవాబ్‌పేట రిజర్వాయర్‌కు వెళ్ళే దేవాదుల ప్రధాన కాలువ, 4ఎల్ దేవాదుల కాలువను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేవాదుల ప్రధాన కాలువతో పాటుగా, 4ఎల్ కెనాల్ ద్వారాగా రైతుల పంటపొలాలకు సాగునీరు అందేలా జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డితో చర్చించామని, సాగునీరు అందక పంటలు ఎండిపోయే ప్రమాదం ఉందని, సత్వరమే చర్యలు తీసుకోవాలని గత 15 రోజులక్రితమే అధికారులను అప్రమత్తం చేసినట్లు పేర్కొన్నారు. ఆలస్యం కాకుండా త్వరలోనే సాగునీరు అందుతుందని రైతులు ఆందోళన చెందవద్దని సూచించారు.

రోడ్డుకు ఇరువైపులా కంకర - చోద్యం చూస్తున్న అధికారులు



- నిత్యం ప్రమాదాల బారిన పడుతున్న వాహనదారులు

నవతెలంగాణ-పాలకుర్తి రూరల్

పాలకుర్తి నుండి ఇరవెన్ను వరకు గల ఆరు కిలోమీటర్ల రోడ్డుకు ఆరు నెలల క్రితం రోడ్డుకు ఇరువైపులా రోడ్ త్రవ్వి కంకరపరిచి వదిలారు. రోడ్డు పొడవుతా 16 రోడ్డు కటింగ్లు, కల్వర్టులు వెడల్పు చేయుటకు గాను తీసిన రోడ్డు ఎత్తుపల్లాలు కూడా ప్రయాణికులకు ఇబ్బందిగా మారింది. ఇటీవల జరిగిన సాధారణ అసెంబ్లీ ఎన్నికలకు ముందువేసిన కంకరకు నేటి వరకు కాంట్రాక్టర్ నిర్లక్ష్యం, అధికారుల అలసత్వం వల్ల అట్లే ఆగిపోయింది. మండల కేంద్రానికి వచ్చే అయ్యంగారిపల్లె, తిరుమలగిరి, ఇరవెన్ను, కోతులబాధ గ్రామాల ప్రజలు నిత్యం అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్న పరిస్థితి నెలకొందని వాహనదారులు, స్థానికులు వాపోతున్నారు. కొంతకాలం ఎన్నికలు... ఆ తర్వాత సమ్మక్క, సారలమ్మ జాతర...అటు తర్వాతనైనా మరమతుకు నోచుకుంటుందని ఆశించిన ప్రజలకు నిరాశే మిగిలింది. ఇప్పటికైనా అధికారులు వెంటనే చొరువా తీసుకొని రోడ్డు మరమ్మతులు పూర్తి చేయాలని వాహనదారులు, స్థానిక ప్రజలు కోరుతున్నారు. నిధుల కొరత వల్ల కొంత ఆలస్యం అవుతుంది. ఈ విషయమై పంచాయతి రాజ్ ఎఇ శ్రీనివాస్‌ను వివరణ కోరగా నిధుల కొరత వల్ల రోడ్డు నిర్మాణం ఆగిపోయిందని త్వరలోనే పనులు మొదలు పెడతామని తెలిపారు.

వెంటనే రోడ్డు నిర్మాణం చేపట్టాలి : పి.సుధాకర్, వాహనదారుడు



గత ఆరు నెలలుగా రోడ్డుపై వేసిన కంకరతో అనేక ప్రమాదాలు జరుగుతున్నవి. ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్న పరిస్థితి నెలకొంది. అధికారులు చొరలు చూపి వెంటనే రోడ్డు నిర్మాణం పూర్తి చేయాలి.

కాంట్రాక్టర్, అధికారులు చర్య తీసుకోవాలి : సోమ సత్యం, సిపిఎం మండల నాయకులు పాలకుర్తి



గత ఆరు నెలలుగా రోడ్డుకు ఇరువైపులా కంకర పోసి రహదారి గుండా పోయే పాదాచారులకు, ప్రయాణికులకు, వాహనదారులకు ఇబ్బందులకు గురిచేస్తున్న కాంట్రాక్టర్‌పై అధికారులు వెంటనే చట్టపరమైన చర్య తీసుకుని రోడ్డు నిర్మాణం వెంటనే పూర్తి చేయాలి.

చెప్పింది చేయడమే కాంగ్రెస్ లక్ష్యం

- ఓబీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి పరిదుల యాదయ్య గౌడ్



నవతెలంగాణ-నర్మెట్ట

ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ముందు వరుసలో ఉంటుందని కాంగ్రెస్ ఓబీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి పరిదుల యాదయ్య గౌడ్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంతో పాటు, మచ్చుపహడ్ గ్రామంలో జనగామ కాంగ్రెస్ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి ఆదేశాల మేరకు మంగళవారం మచ్చుపహడ్ గ్రామంలో సీఎం ఏనుముల రేవంత్‌రెడ్డికి గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు జడల రమేష్ ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా యాదయ్య గౌడ్ ఎన్నికల్లో ఇచ్చన హామీ మేరకు సీఎం రేవంత్ రెడ్డి, మంత్రుల అధ్వర్యంలో 90 రోజుల్లో అమలు చేస్తుందని, పేదప్రజలకు ఇల్లు కట్టుకోవడంలో ఐదు లక్షల రూపాయల వరకు కాంగ్రెస్ ప్రభుత్వం అందజేస్తుందని తెలిపారు. పేదలను డబుల్ బెడ్ రూమ్ ఇస్తామని మోసం చేసిన బీఆర్ఎస్ ప్రభుత్వంకు వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకుడు గొల్లపల్లి అంజయ్య గౌడ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కాసు కనకరాజు, మహిళా అధ్యక్షురాలు కొంపెల్లి బావని రాజు, లింగాల ప్రశాంత్ బావండ్ల యాదగిరి, రంగు శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ మండల నాయకులు బుర్రనరేష్ గౌడ్, చింతకింది లక్ష్మినారాయణ వేల్పుల గట్టయ్య, మమిడాల బుచ్చయ్య, రాయరపు చంద్రయ్య, యూత్ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు గుండెటి ప్రసాద్ గౌడ్, కొలపూరి కుమార్, కొంపెల్లి బాబు, మోత్కూరు లక్ష్మయ్య, కాసు చంద్రయ్య, నాగపూరి బాలరాజు గౌడ్, ధరవత్ శ్రీనివాస్, రంగు నవీన్ పాల్గొన్నారు.

పర్సు అప్పగింత



నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

చిల్పూర్ మండల కేంద్ర బస్టాండులో పడిపోయిన పర్సును బాధితుడికి అందజేశారు. సోమవారం చిల్పూర్ మండలం పల్లగుట్ట గ్రామానికి చెందిన కలకొల్ల శోభ హైదరాబాద్ వెళుతూ ఫ్లాట్ ఫాంపై పర్సును మరిచిపోయిందని, కొద్ది సేపటికి అటుగా గమనించిన ఆర్టీసీ కంట్రోలర్ రఘువీర్ పర్సుని స్థానిక పోలీసు స్టేషన్లో అందించారు. పర్సులో ఉన్న ఆధార్ కార్డు ఆధారంతో బాధిత మహిళకు సమాచారం ఇవ్వగా ఆమె బంధువు తాళ్ళపల్లి మల్లేశం పర్సును అప్పగించారు. ఆర్టీసీ కంట్రోలర్ రఘువీర్‌ను సీఐ ముస్కు రాజు, పోలీసులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు నాగరాజు, బీ.వినయ్ కుమార్, ఏఎస్సై రవీందర్, కానిస్టేబుల్ కుమార్, నరేష్, శ్రీను, నజీర్, పాల్గొన్నారు.

విద్యార్థులకు పరీక్ష సామాగ్రి అందజేత



నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

మండలంలోని తాటికొండ గ్రామంలో స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులకు జ్ఞానద ఫౌండేషన్, జ్ఞానసరస్వతి పీఠం తరపున చైర్మన్ పవన్ శర్మ సహకారంతో పరీక్ష సామగ్రిని మంగళవారం అందజేశారు. విద్యార్థికి పదవ తరగతి భవిష్యత్తును నిర్ణయిస్తుందన్నారు. ప్రశాంతంగా చదివి పరీక్షలు రాయలన్నారు.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు దేవా,అరవింద్ బాబు, ప్రధానోపాధ్యాయులు తిరుపతి, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

నేరస్తులు సత్ప్రవర్తన కలిగి ఉండాలి : సీఐ

నవతెలంగాణ-పాలకుర్తి

రౌడీ షీటర్లుగా ముద్రపడిన నేరస్తులు సత్ప్రవర్తన కలిగి ఉండాలని పాలకుర్తి సీఐ గట్ల మహేందర్ రెడ్డి సూచించారు.మంగళవారం మండల కేంద్ర పోలీస్ స్టేషన్‌లో రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మహేందర్ రెడ్డి మాట్లాడుతూ రౌడీ షీటర్లుగా ముద్రపడిన నేరస్తులు ఎలాంటి సంఘటనలకు పాల్పడరాదని సూచించారు. గ్రామాల్లో ఎలాంటి గొడవలకు తలదూరరాదని, మార్పును కోరుకొని ప్రజలకు ఆదర్శంగా ఉండాలని తెలిపారు. సత్ప్రవర్తన కలిగి ఉంటే పోలీసులు గుర్తించి ఉన్నతాధికారులకు నివేదిక అందిస్తామని తెలిపారు. రాబోవు పార్లమెంటు ఎన్నికల్లో ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు జరిగే విధంగా సహకరించేందుకు నేరస్తులు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై మోడం సాయి ప్రసన్న కుమార్ పాల్గొన్నారు.

వన్ స్టేషన్, వన్ ప్రొడక్ట్ స్టాల్ ప్రారంభం



నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

వన్ నేషన్, వన్ ప్రొడక్ట్ స్టాల్‌ను మంగళవారం తొలుత వర్చువల్ పద్ధతిలో మోడీ ప్రారంభించగా డివిజన్ కేంద్రంలో స్థానిక రైల్వే స్టేషన్లో జిల్లా పరిషత్ చైర్మన్ భాగ్యలక్ష్మి ముఖ్య అతిథిగా హాజరై, రైల్వే శాఖ అధికారులతో కలిసిప్రారంభించారు. భారతీయ బలోపేతం చేయడంలో భాగంగా ప్రధానమంత్రి మోడీ రైల్వే స్టేషన్లను అధునీకరించడంతో పాటుగా, ప్రయాణీకులకు మెరుగైన వసతులు కల్పిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఏడీఈఈ పాణి కుమార్, ఎస్ఎస్ఈ జగన్నాథ్, టీటీ రాజేష్, స్టాఫ్ రవి కుమార్, పురుషోత్తం, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

ఎండిన పంటలకు నష్టపరిహారం ఇవ్వాలి

- ఘనపూర్ రిజర్వాయర్ నీళ్లతో చెరువులు కుంటలు నింపాలి
- సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి మండల కార్యదర్శి జువారి రమేష్

నవతెలంగాణ-జఫర్‌గడ్

పంట పొలాలకు నీరందించి పంటలు ఎండిపోకుండా వెంటనే చర్యలు తీసుకోవాలని, ఎండిన పంటలకు నష్టపరిహారం ఇవ్వాలని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి మండల కార్యదర్శి జువారి రమేష్ డిమాండ్ చేశారు. మంగళవారం మండలంలోని ఓబుళాపురం ముగ్దుంతండా గ్రామంలో ఎండిపోయిన పంటలను సీపీఐ మండల సమితి ఆధ్వర్యంలో సందర్శించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ గతప్రభుత్వ పాలనలో దేవాదుల వరదకాలువ ద్వారా చెరువులు కుంటలు నింపి రైతులను ఆదుకున్న పరిస్థితిలేదు.స్టేషన్‌ఘనపూర్ రిజర్వాయర్ నీళ్లను రైతాంగానికి విడుదల చేసిపంటపొలాలను కాపాడాలని అధికారులను కోరారు. రైతులపై సోయిలేని ప్రభుత్వం కూలిపోయింది.ఈప్రభుత్వం అయినా ఆదుకోవాలని ఆయన అన్నారు. ఎన్నో పెట్టుబడులు అప్పులు చేసి పంటలమీద ఆశపడి పెడితే నోటికొచ్చినా పంటలు ఎండిపోతుంటే రైతన్నలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని, ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని ఎండిపోయినా పంటలకు ఎకరాకు పదివేల రూపాయలు నష్టపరిహారం ఇవ్వాలన్నారు. వ్యవసాయ అధికారులను క్షేత్ర స్థాయిలో పంపి పంటల అంచనా వేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. మండలంలో ఎగువ ప్రాంతలైనా గ్రామాల్లో భూగర్భజలాలు జలాలు అడుగంటి పోయి బోరు బావులు ఎండిపోయినా పరిస్థితి నెలకొందని, పశువులకు తాగడానికి నీరు దొరికే పరిస్థితులు అంతంత మాత్రంగా ఉన్నాయన్నారు. ఉప్పుగళ్లు రిజర్వాయర్ నుండి పాలకుర్తి రిజర్వాయర్‌కి వెళ్లే వరదకాలువ పనులు నత్తనడకన నడుస్తున్నాయి. సత్వరమే పనులు వేగవంతం చేసి రైతుల్ని ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు బానోత్ లింగనాయక్, బానోత్ దేవనాయక్, బుచ్చన్న నాయక్, దుర్గాసింగ్, మోతిలాల్, బానోత్ స్వామినాయక్, టిక్యా, అమర్ సింగ్‌పాల్గొన్నారు.



బీసీ ఓవర్సీస్ పథకానికి దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

మహాత్మా జ్యోతిబాపూలే విదేశీ విద్యా నిధి (బిసి ఓవర్సీస్) పథకముకు దరఖాస్తులను అందించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.2023-24 సంవత్సరానికి గాను మహాత్మా జ్యోతిబాపూలే విదేశీ విద్యా నిధి (బి.సి ఓవర్సీస్) పథకము కింద జిల్లాలోని బిసి, ఇబిసి విద్యార్థినీ, విద్యార్థులు మార్చి 5 నుంచి ఏప్రిల్ 5 వరకు దరఖాస్తు చేసుకోవాలన్నారు.అభ్యర్థుల వయస్సు 35 సంవత్సరాలు మించరాదని, కుటుంబ వార్షిక ఆదాయము 5లక్షలలోపు ఉండి, డిగ్రీలో 60% మార్కులు సాదించిన వారు టోఫెల్/ జీఆర్/ ఐఇఎల్టీఎస్/జిమ్యాట్/ పీటిఈలలో కనీస స్కోర్ ఉండాలన్నారు. కేవలం సీఓఈ/ఐ-20, వీసా ఉన్నవారు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలన్నారు. విద్యార్థిని విద్యార్థులు www.telangana epass. cgg. gov.inలో దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు.

వెంకటరమణ మృతి తీరని లోటు

నవతెలంగాణ-జనగామ

కవి,ఉపాధ్యాయులు గుండు వెంకటరమణ మరణం కళారంగానికి తీరని లోటని పలువురు కవులు కళాకారులు పేర్కొన్నారు. మంగళవారం జనగామ చౌరస్తా అంబేద్కర్ విగ్రహం ముందు కవులు కళాకారుల ఐక్యవేదిక, జనగామ రచయితల సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గుండు వెంకటరమణ అశ్రునివాళి కార్యక్రమంలో పలువురు పాల్గొని మాట్లాడారు. బహుముఖ ప్రజ్ఞాశాలిగా అన్ని రంగాల్లో తన అస్తిత్వాన్ని చాటిన గుండు వెంకటరమణ అనారోగ్యంతో మృతి చెందడం చాలా బాధాకరమన్నారు. ఈ సందర్భంగా కవి లగిశెట్టి ప్రభాకర్ గుండు వెంకటరమణపై రాసిన కవితను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కవులు కళాకారుల ఐక్యవేదిక జి. కృష్ణ, కవి హృదయం సాహిత్య వేదిక పెట్లోజు సోమేశ్వరాచారి, జనగామ రచయితల సంఘం అయిలా సోమనర్సింహచారి, శ్రీశ్రీ కళావేదిక లగిశెట్టి ప్రభాకర్, డాక్టర్ వేముల సదానందం,చాపల మహేందర్, కృష్ణమాచార్య తదితరులు పాల్గొన్నారు.



పార్లమెంట్ ఎన్నికల్లో సత్తా చాటాలి : మాజీ మంత్రి

నవతెలంగాణ-కొడకండ్ల

టిఆర్ఎస్ సత్తా చాటాలని కార్యకర్తలు ఎవరు అధైర్య పడాల్సిన పనిలేదని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. మంగళవారం పార్టీ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షులు సిందే రామోజీ అధ్యక్షతన ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ ఓటమిపాలైనంత మాత్రాన నాయకులు కార్యకర్తలు అధైర్య పడాల్సిన పనిలేదని పార్లమెంట్ ఎన్నికల్లో టిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించి తమ సత్తా చాటాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. పార్టీ నుంచి ఎంత పెద్ద నాయకులు పోయిన పార్టీకి పోయేది ఏం లేదని పార్టీని వెన్నుపోటు పొడిచి పోయిన వ్యక్తులకు కాలమే సరైన గుణపాఠం చెప్తుందన్నారు. ప్రతిపక్షంలో ఉండి ప్రభుత్వం చేస్తున్న కార్యక్రమాలను ఎండగట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఈజీ ఎస్ డైరెక్టర్ యాకయ్య, మార్కెట్ చైర్మన్ రాము, జెడ్పిటిసి సత్యమ్మ ఎంపీపీ జ్యోతి, గాంధీ నాయక్, వెంకటేశ్వరరావు, రాజిరెడ్డి, మధు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

మండల కేంద్రం చెందిన కాంగ్రెస్ కార్యకర్త పాలకొండ కృష్ణ తల్లి రామక్క అనారోగ్యంతో మృతి చెందగా పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే యశస్వి రెడ్డి ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు పార్టీ మండలాధ్యక్షుడు సురేష్ నాయక్ ఆధ్వర్యంలో ఆ కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణాధ్యక్షుడు రవీందర్, ఎస్సీ సెల్ అధ్యక్షులు బిక్షపతి, సోషల్ మీడియా ఇన్చార్జి బత్తుల వెంకన్న, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ

4

మహబూబాబాద్

బుధవారం | మార్చి 13, 2024 | www.navatelangana.com

కదిలిన అధికార యంత్రాంగం - 'నవతెలంగాణ'కు స్పందన




నవతెలంగాణ-ఇనుగుర్తి

మండలంలోని పలు గ్రామాల్లో ఎన్ఆర్ఈజీఎస్ నిధుల ద్వారా నిర్మాణిస్తున్న రోడ్లను నాసిరకంగా పోయడంతో పనులు నాసిరకం... నిధులు నీళ్లపాలు... అనే శీర్షికతో **'నవతెలంగాణ'** దినపత్రికలో వచ్చిన కథనానికి పంచాయతీరాజ్ శాఖ అధికారి ఏఈ మానసరెడ్డి స్పందించారు. మంగళవారం మండలంలో వేస్తున్న రోడ్లను పరిశీలించారు. ఇనుగుర్తి మండలంలోని పలు గ్రామాలకు ఎన్ఆర్ఈజీఎస్ నిధుల ద్వారా నిర్మిస్తున్న సీసీ రోడ్ల నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని, లేని పక్షంలోచర్యలు తీసుకుంటామని కాంట్రాక్టర్లకు సూచించారు.

అక్రమంగా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు : డీఎస్పీ

- 'నవతెలంగాణ' వార్తకు స్పందన



నవతెలంగాణ-మరిపెడ

పాలేరు, ఆకేరు, మున్నేరు వాగుల నుండి అక్రమంగా ఇసుక తరలిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తొర్రూరు డిఎస్పి వి.సురేష్ అన్నారు. మంగళవారం మరిపెడ మండలం రాంపురం గ్రామంలో పాలేరు వాగులను ఆయన తనిఖీ చేసి పరిశీలించారు. పాలేరు వాగులో అమ్ముకుంటున్న దళారీలు-రాంపురంలో భారీగా ఇసుక ర్యాంపులు వార్త శీర్షికతో **'నవతెలంగాణ'** దినపత్రికలో రావడంతో పోలీస్ శాఖ అధికారులు స్పందించారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు తొర్రూరు డిఎస్పి రాంపురం గ్రామాన్ని ప్రత్యేకంగా సందర్శించారు. ట్రంచ్ ఏర్పాటు చేసి ఇసుకను తరలించకుండా జాగ్రత్త పడాలని, అవసరమైతే చర్యలు తీసుకోవాలని స్థానిక పోలీసు అధికారులకు పలు సూచనలు చేశారు. ఆయన వెంట మరిపెడ సీఐ హత్తి రామ్, ఎస్సై తెహెరా బాబాలు ఉన్నారు. అనంతరం మండలంలోని తండ ధర్మారంలో పోలింగ్ బూతును వారు పరిశీలించారు.



అభివృద్ధికి ఆకర్షితులై కాంగ్రెస్‌లో చేరికలు

- ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి

నవతెలంగాణ-పెద్దవంగర

కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధికి ఆకర్షితులై నియోజకవర్గంలోని బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్‌లో చేరుతున్నారని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి, నియోజకవర్గ ఇన్చార్జిహనుమండ్ల ఝాన్సీ రాజేందర్‌రెడ్డి అన్నారు. బీఆర్ఎస్ ఎంపీటీసీలు ఈనెల11న పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి మూకుమ్మడిగా రాజీనామా చేసిన విషయం తెలిసిందే. వీరంతా మంగళవారం హైదరాబాద్‌లో ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్ పార్టీతీర్థం పుచ్చుకున్నారు. ఎంపీటీసీలకు ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి, ఝాన్సీ రెడ్డి కాంగ్రెస్ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం వారు మాట్లాడుతూ బీఆర్ఎస్ హయాంలోని గడిల పాలనను అంతం చేసి, కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో ప్రజాపాలన అందిస్తుందని పునరుద్ఘాటించారు.ప్రభుత్వ పథకాలను నిజమైన అర్హులకుఅందేలా చూడాలని, రాబోయే పార్లమెంట్ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని నాయకులు సమన్వయంతో పని చేయాలన్నారు. పార్టీ ఎంపీ అభ్యర్థుల గెలిపే లక్ష్యంగా కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని పిలుపునిచ్చారు.

ప్రజాపాలనలో భాగస్వాములవుతాం : ఎంపీటీసీలు

సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని రాష్ట్రంలో కొనసాగుతున్న ప్రజాపాలనలో భాగస్వాములు అవుతామని కాంగ్రెస్‌లో చేరిన పెద్దవంగర వైస్ ఎంపీపీ బొమ్మరబోయిన కల్పన రాజుయాదవ్, ఎంపీటీసీ సభ్యులు బానోత్ రవీందర్ నాయక్, ఎర్ర సబిత, మెట్టు సౌజన్య బానోత్ విజయ, ఈరెంటి అనురాధ అన్నారు. గ్రామాల్లో గ్రూప్ రాజకీయాలకు తావు లేకుండా, పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ మాజీ సభ్యులు కేతిరెడ్డి నిరంజన్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ కాకిరాల హరిప్రసాద్, హనుమండ్ల నరేందర్ రెడ్డి, ఇట్టె శ్యాంసుందర్ రెడ్డి, హనుమండ్ల తిరుపతిరెడ్డి, జాటోత్ నెహ్రూ నాయక్, చిత్తలూరి శ్రీనివాస్, నాయిని గౌతమ్ రెడ్డి, సోమరాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నుండి సస్పెన్షన్

నవతెలంగాణ-గూడూరు

మండల కేంద్రానికి చెందిన పలువురు బీఆర్ఎస్ నాయకులను పార్టీ నుండి సస్పెండ్ చేస్తున్నట్లు టిఆర్ఎస్ మండలాధ్యక్షులు వేం వెంకటకృష్ణారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి నూకల సురేందర్లు ఒక ప్రకటనలో తెలిపారు. టిఆర్ఎస్ వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్న వారిని మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ ఆదేశాల మేరకు జెడ్పీ కోఆప్షన్ మెంబర్ ఎండి కాసిం,బొద్దుగొండ మాజీ సర్పంచ్ ముక్కలక్ష్మణరావు,కోబల్ తండా నాయకులు బోడ భాస్కర్, శోభన్ రెడ్డిలను సస్పెండ్ చేస్తున్నట్లు తెలిపారు. వారికి బీఆర్ఎస్ పార్టీకి ఎలాంటి సంబంధం ఉండదని తెలిపారు.

పీఈటీ పోస్టుల సంఖ్య పెంచాలి

నవతెలంగాణ-మరిపెడ

మెగా డీఎస్సీలో పీఈటి పోస్టుల సంఖ్యను పెంచాలని జిల్లా ప్రవేట్ వ్యాయామ ఉపాధ్యాయుల సంఘం జిల్లా అధ్యక్షులు కోల బాబుగౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం జరిగిన సంఘం సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన డీఎస్సీలో మహబూబాబాద్ జిల్లా నుండి కేవలం రెండే పోస్టులు ఉన్నాయని ట్రైనింగ్ పొందిన వారు సుమారు 500 మంది ఉన్నట్లు ఆయన తెలిపారు. డోర్నకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్, డాక్టర్ జాటోత్ రాంచంద్రనాయక్ మా సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాలని వారు కోరారు. ఈ సమావేశంలో బి.ఉపేందర్, బి.జ్యోతి, అనిల్, కొమరయ్య, వినోద్, శరత్, ఉదయ భాస్కర్, పాషా, యాకయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే సహకారంతో గ్రామం అభివృద్ధి

నవతెలంగాణ-నెల్లికుదురు



మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ సహకారంతో బ్రాహ్మణ కొత్తపల్లి గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తున్నామని వైస్ ఎంపీపీ జెల్లా వెంకటేష్ తెలపారు. మండలంలోని బ్రాహ్మణ కొత్తపల్లి గ్రామంలో యాదవ కాలనీలో ఐదు లక్షలతో సిసి రోడ్డు పనులను కార్యకర్తలతో కలిసి మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రాహ్మణ కొత్తపల్లి గ్రామాన్ని అన్ని రంగాలుగా అభివృద్ధి పరిచేందుకు ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ సహకారంతో గ్రామంలోని సమస్యలను గుర్తించి మొదటగా అత్యవసరం ఉన్నచోట పనులను పూర్తి చేస్తున్నామన్నారు. రాబోయ రోజుల్లో గ్రామాన్ని అన్ని కాలనీలో ఏ సమస్య లేకుండా పరిష్కరించే విధంగా కార్యకర్తలను కలిసికట్టుగా ముందుకు సాగుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా నాయకుడు చెన్నా బోయిన శ్రీనివాస్, ఎస్సీ సెల్ మండలాధ్యక్షుడు జిల్లా యాకయ్య, యూత్ కాంగ్రెస్ మండల నాయకుడు పిట్టల యుగంధర్, నాయకులు పెరుమాండ్ల మల్లేశం గౌడ్, తాళ్ల ప్రభాకర్ గౌడ్, పెరుమాండ్ల శ్రీధర్, బొల్లు లింగమూర్తి, సుధీర్, పిడుగు రాము, గోపాల్, రమేష్, జిల్లా వెంకటయ్య, వర్రె రాములు, పయ్యాల వెంకటయ్య పాల్గొన్నారు.


మద్యానికి బానిసై వ్యక్తి ఆత్మహత్య

నవతెలంగాణ-గార్ల

మద్యానికి బానిసై వ్యక్తి ఆత్మహత్య చేసుకుని మృతి చెందిన సంఘటన మంగళవారం మండలంలో చోటు చేసుకుంది. ఎస్సై జీనత్ కుమార్ వివరాల ప్రకారం మండలంలోని శేరిపురం గ్రామానికి చెందిన మూతి రాజు (55) అనే వ్యక్తి గత కొన్నాళ్ల నుండి మద్యానికి బానిసై ఏ పని చేయకుండా తన భార్యతో నిత్యం గొడవపడే వాడని ఈ నెల 11న అతిగా మద్యం సేవించి భార్యతో గొడవ పడి ఇంట్లో భార్య కూలీ పనులకు వెళ్ళిన సమయంలో సాయంత్రం డాబాపై పడుకొనగా భార్యా వెళ్ళి చూసే లోగా అపస్మారక స్థితిలో కనిపించాడు. స్థానికుల సహాయంతో కుటుంబ సభ్యులు రాజును గార్ల తరలించగా మెరుగైన వైద్యం కోసం మానుకోట ఏరియా ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుడికి ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. మృతుడి కుమార్తె రేణుక ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

మెపా రాష్ట్ర ఉపాధ్యక్షులుగా వెంకటేశ్వర్లు

నవతెలంగాణ-కేసముద్రం రూరల్



కేసముద్రం మండలంలోని కోరుకొండపల్లి గ్రామానికి చిరుత వెంకటేశ్వర్లు ముదిరాజ్‌ను మెపా (ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్రం) యూనియన్‌కి రాష్ట్ర ఉపాధ్యక్షులుగా నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి బోట్లపల్లి సంజీవన్ కుమార్ ముదిరాజ్‌లు మంగళవారం నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ జాతి అభివృద్ధి, ఐక్యత కోసం అందరినీ కలుపుకుని ముందుకు వెళతానని, రిజర్వేషన్ సాధన కోసం కలిసి కట్టుగా ప్రభుత్వంపై ఒత్తిడి పెంచేందుకు కృషి చేస్తానని, అందుకోసం ఐక్య ఉద్యమాలు చేస్తానని అన్నారు. ఎన్నికకు సహకరించిన మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు దుండి శ్రీనివాస్ ముదిరాజ్, అశోక్ ముదిరాజ్ కు ధన్యవాదాలు తెలిపారు.

తొర్రూరు పురపాలక సంఘం బడ్జెట్ రూ. 39 కోట్ల 19 లక్షలు

- కౌన్సిల్ ఏకగ్రీవ ఆమోదం, ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి

నవతెలంగాణ-తొర్రూరు

తొర్రూర్ మున్సిపల్ కార్యాలయంలో 2024-25కు సంవత్సరానికి సంబంధించిన తొర్రూరు పురపాలక సంఘ బడ్జెట్ సమావేశం చైర్మన్ రామచంద్రయ్య అధ్యక్షతన మంగళవారం సంఘం సమావేశ మందిరంలో నిర్వహించారు. ఈ సమావేశానికి పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డిని కమిషనర్ శాంతి కుమార్, చైర్మన్ రామచంద్రయ్య, వైస్ చైర్మన్ సురేందర్ రెడ్డి, పురపాలక సంఘం కౌన్సిలర్లు పూల బొకేతో స్వాగతించారు. ఈ సమావేశంలో 2024-25 సంవత్సరానికి మున్సిపాలిటీకి వచ్చే ఆదాయ వ్యయాలకు సంబంధించిన నివేదికను సమావేశంలో కమిషనర్ శాంతికుమార్ ప్రవేశపెట్టారు. ఈ నివేదికపై ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ అలాగే వార్డుల వారీగా వచ్చే ఏడాది పాటు అభివృద్ధి పనులపై కూడా చర్చించి నిర్ణయాలు తీసుకోవాలన్నారు. 39 కోట్ల 19 లక్షల బడ్జెట్ ప్రవేశపెట్టడం, కౌన్సిల్ ఆమోదం పొందడం అభినందనీయమన్నారు. గత సంవత్సరంతో పోలిస్తే రెండు కోట్ల రూపాయలు బడ్జెట్ పెరిగిందన్నారు. మున్సిపాలిటీ నిధులను ప్రజలకు అవసరమయ్యే రీతిలో ఖర్చు అయ్యేవిధంగా ప్రతి ఒక్క కౌన్సిలర్ కృషి చేయాలన్నారు. వచ్చే వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రజలకు తాగునీరు అందించేలా చర్యలు చేపట్టాలన్నారు. సిబ్బంది కూడా తక్కువగా ఉండటం వల్ల శానిటేషన్ సిబ్బందిని పెంచుటకు ప్రభుత్వానికి సిఫార్సు చేస్తానన్నారు. రోడ్లు శుభ్రంగా ఉండాలని, దోమల సమస్య రాకుండా చూడాలని, షాపింగ్ కాంప్లెక్స్‌లు, వ్యాపార సంస్థలు, సూపర్ మార్కెట్లు మున్సిపాలిటీకి పన్నులు కట్టే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రజా సమస్యలపై పాలకవర్గం ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. పురపాలక సంఘ అభివృద్ధికి నియోజకవర్గ స్పెషల్ ఫండ్స్ కింద నిధులు మంజూరు చేస్తామని తెలిపారు. రానున్న రోజుల్లో తొర్రూర్‌ను ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరు సమిష్టి కృషి చేయాలన్నారు. అంతకుముందు మున్సిపల్ కౌన్సిలర్ నరుకుటి గజానంద్ మాట్లాడుతూ చూస్తుండగా నాలుగేళ్లు గడిచిపోయిందని, మున్సిపాలిటీలో రికార్డ్స్ సరిగా లేవని, నిధులు ఎన్ని వచ్చాయి, ఎంత ఖర్చు చేశారో ఏ ఒక కౌన్సిలర్‌కు సమగ్ర అవగాహన లేదని, గత కమిషనర్లు



ఇష్టం వచ్చిన రీతిలో నిధులు ఖర్చు చేశారన్నారు. ఈ మిగిలిన 10 నెలలు కాలమైన అధికారులు, కౌన్సిలర్లు కలిసి పురపాలక సంఘ అభివృద్ధికి కృషి చేద్దామన్నారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ఎన్నమనేని శ్రీనివాసరావు, మున్సిపల్ ఏఈ రంజిత్, కౌన్సిలర్లు భూసాని రాము, తునం రోజా, తూర్పాటి సంగీత రవి, పేర్ల యమునా జంపా, దారావత్ సునీతజైసింగ్, నరుకుటి గజానంద్, దొంగరి రేవతి శంకర్, కర్నె నాగజ్యోతి నాగరాజు, గూగులోత్ శంకర్, కొలుపుల శంకర్, కోఆప్షన్ సభ్యులు గుండాల యాకాంత నరసయ్య, మహమ్మద్ జలీల్, జలకం శ్రీనివాస్, అకౌంటెంట్ శ్రీనివాసరావు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

కలెక్టరేట్‌కు తరలిన అంగన్వాడి టీచర్స్,హెల్పర్లు

నవతెలంగాణ-మరిపెడ



అంగన్వాడి టీచరు, హెల్పర్ల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు మంగళవారం మరిపెడ ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో ఉన్న అంగన్వాడిటీచర్లు, హెల్పర్లు భారీ ఎత్తున తరలి వెళ్లినట్లు అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సీఐటీయూ జిల్లా అధ్యక్షురాలు బెస్త సంపూర్ణ తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాలపై ప్రభుత్వం సీసీ కెమెరాలు పెట్టాలని బయోమెట్రిక్ విధానం నిర్ణయం సరైంది కాదన్నారు. ఇవాళ లక్షల రూపాయలు జీతాలు తీసుకుంటున్న కొంతమంది ఉద్యోగులకు ఎలాంటి సీసీ కెమెరాలు లేవు కానీ ప్రభుత్వం ఏ సర్వే ఇచ్చిన అనేక ఇబ్బందులకు ఓర్చుకొని సర్వే ఫలితాలు ప్రభుత్వానికి ఇవ్వడంలో అంగన్వాడీలు శ్రమ ఉందన్నారు. అలాంటి వారికి కనీస వేతనం ఇవ్వాలని సుప్రీంకోర్టు ఆదేశించిన ఆ చట్టాలను గత ప్రభుత్వంగానీ నేటి ప్రభుత్వం గానీ ఆలోచన చేయకపోవడం దురదృష్టకరమన్నారు.అంగన్వాడికేంద్రాల్లో మౌలిక వసతులు కల్పించాలని, 24 రోజుల సమ్మె డిమాండ్లను అమలు చేయాలని, ఒకటో తారీఖున జీతాలు చెల్లిస్తామని చెప్పి చెల్లించడం లేదన్నారు. తదితర సమస్యల సాధన కోసం కలెక్టర్ కార్యాలయం ముట్టడికి తరలి వెళుతున్నట్లు ఆమె పేర్కొన్నారు. ప్రజా ప్రభుత్వం అంగన్వాడి మహిళలపైన చిన్నచూపు చూడకుండా వారి సమస్యలు పరిష్కరించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకురాలు జ్యోతి, రాములమ్మ, రమాదేవి, స్వర్ణ, మంగమ్మ లీలా బాయ్, లక్ష్మి, కలమ్మ, పుష్ప, కవిత, లలిత, శ్రావణి, మంజుల, మంగమ్మ, కవిత, సులోచన, జ్యోతి పాల్గొన్నారు.



పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీని ఓడించాలి

- కేంద్ర కమిటీ సభ్యులు జీ.నాగయ్య

నవతెలంగాణ-గార్ల

త్వరలో జరిగే పార్లమెంట్ ఎన్నికలలో మతోన్మాద బిజెపి పార్టీని చిత్తుగా ఓడించాలని కేంద్ర కమిటీ సభ్యులు జి.నాగయ్య కోరారు. స్థానిక వర్తక సంఘం భవనంలో మంగళవారం సాదుల శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన సీపీఎం జిల్లా విస్తృత స్థాయి సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రతి పార్లమెంట్ ఎన్నికలకు ముందు దేశంలో బిజెపి పార్టీ మతోన్మాద విధానాన్ని అవలంభిస్తూ లబ్ధి పొందుతుందని దానిలో భాగంగానే మొన్నఅయోధ్య రాముడు ప్రతిష్ఠను తీసుకురావడం, నేడు సిఏఏను అమలు చేస్తున్నట్లు ప్రకటించి ఎన్నికల్లో లబ్ధి పొందాలని చూస్తుందని ఈ సారి ప్రజలు బిజెపి చేస్తున్న మతోన్మాద విధానాన్ని నమ్మే పరిస్థితిలో లేరన్నారు. కేంద్రం అమలు చేస్తామని చెప్తున్న సిఏఏను మత విభజన చట్టంగా అభివర్ణించారు. గత పదేండ్లలో బిజెపి పాలనలో దేశం అధోగతిపాలైందని మరోసారి బిజెపికి అధికారం ఇస్తే దేశాన్ని అమ్ముకుంటారని ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ పాలనలో విసిగిపోయిన రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్‌కు పట్టం కట్టారని ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ప్రతీ ఒక్క హమీలను తప్పకుండా అమలు చేయాలని డిమాండ్ చేశారు. షరతులు లేకుండా ఇళ్ల స్థలం లేని వారికి ఇంటి స్థలం, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జిల్లా కమిటీ సభ్యులు సూర్ణపు సోమయ్య, కందునూరి శ్రీనివాస్, గునిగుంటి రాజన్న, అలవాల వీరన్న, మండ రాజన్న, బొమ్మన అశోక్, కందునూరి కవిత, సీతారాం, కె. మహేష్, యాకూబ్, రాజమౌళి, బి.రాజన్న, ఎస్.మధు, జి.మోహన్, కోటయ్య, బి.హరి, మల్లేశం, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

రైతాంగానికి ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి

- రేపటి ధర్నాను జయప్రదం చేయండి

నవతెలంగాణ-బయ్యారం



మోదీ సర్కార్ రైతాంగానికి ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర కోశాధికారి నందగిరి వెంకటేశ్వర్లు అన్నారు. సంయుక్త కిసాన్ మోర్చా(ఎస్‌కెఎం) ఇచ్చిన పిలుపులో భాగంగా మంగళవారం మండల పరిధిలోని బాలాజీపేటలో అఖిల భారత రైతు కూలి సంఘం మండల ప్రధాన కార్యదర్శి తోకల వెంకన్న అధ్యక్షతన జనరల్ బాడీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఢిల్లీ సరిహద్దుల్లో 14నెలల పాటు జరిగిన వీరోచిత రైతాంగ పోరాటానికి తలొగ్గిన ఆర్ఎస్ఎస్, బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం రైతాంగానికి క్షమాపణ చెప్పి రైతాంగ సమస్యలను ఆరు నెలల్లో పరిష్కరిస్తానని చెప్పి నేటి వరకు కూడా ఏ ఒక్క సమస్యని పరిష్కరించలేదన్నారు. మలిదశ ఉద్యమంలో తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఢిల్లీకి బయలుదేరిన రైతాంగంపై దాడులకు పూనుకుంటూ రబ్బర్‌బుల్లెట్లతో కాల్పులు చేయించడం అవివేకమైన సిగ్గుమాలిన చర్య అని అన్నారు. రైతే దేశానికి వెన్నుముక అని ప్రగల్భాలు పలుకుతున్న మోదీ గారడి మాటలను ఇక రైతాంగం నమ్మరని గ్రహించాలన్నారు. ఇప్పటికైనా మోదీ సర్కార్ లిఖిత పూర్వకంగా ఇచ్చిన హామీలను పంటలకు మద్దతు ధర కల్పిస్తూ గ్యారెంటీ చట్టం, అతివృష్టి, అనావృష్టిం, అనేక రకాల తెగుళ్ల వలన పంటలు నష్టపోయిన రైతాంగానికి ఫసల్ భీమా పథకాన్ని వర్తింపజేసి అమలు చేయాలని, రైతులకు రుణ విముక్తి చట్టం చేయాలని, కేంద్ర విద్యుత్ సవరణ బిల్లును ఉపసంహరించుకోవాలని, రైతాంగ ఉద్యమంలో అమరులైన కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు. రైతాంగ సమస్యల సాధన కోసం జరిగే పోరాటాల్లో రైతాంగం, అన్ని వర్గాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.ఈకార్యక్రమంలో గుడిబోయిన రమేష్,ఎర్రమళ్ళ వెంకన్న, ఈడబోయిన వీరభద్రం, సుగుణ, కొత్త సీత, ధనమ్మ, లక్ష్మి, వెంకన్న పాల్గొన్నారు.

పార్టీ మారే ప్రసక్తే లేదు

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

మహబూబాబాద్ మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ ఎట్టి పరిస్థితుల్లో వేరే పార్టీలో చేరేదిలేదని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మొహమ్మద్ నజీర్ అహ్మద్ తెలిపారు. మంగళవారం విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ వివిధ ఎలక్ట్రానిక్ మీడియా ప్రచార మాధ్యమాల్లో ప్రచారం చేస్తున్న ప్రచారాలు తప్పని, బీఆర్ఎస్ కార్యకర్తలు అసలు నమ్మొద్దని విజ్ఞప్తి చేశారు. కావాలని కొంతమంది శంకర్ నాయక్ పై కొంతమంది నాయకులు కావాలని కుట్రజేసి మీడియా వాళ్లకు తప్పుడు సమాచారం ఇచ్చి మీడియాతో ప్రచారం చేసి బదనాం చేస్తున్నారని అన్నారు.

విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

నవతెలంగాణ-పెద్దవంగర

మండలంలోని చిట్యాల ప్రాథమిక పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులే ఒకరోజు ఉపాధ్యాయులుగా మారి, తోటి విద్యార్థులకు చక్కగా పాఠ్యాంశాలు బోధించారు. డీఈవోగా కౌశిక్, ఎంఈవోగా కార్తీక్, హెచ్ఎంగా యశ్విత, కాంప్లెక్స్ హెచ్ఎంగా రితిష్ వ్యవహరించి ఆకట్టుకున్నారు. అనంతరం ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు వి జయ్ కుమార్, కస్తూరి నరేష్ మాట్లాడుతూ విద్యార్థులు సృజనాత్మక ఆలోచనలతో విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాయలు, చింతల సురేష్, ఆంజనేయులు, మధు, హరి సింగ్, సీఆర్పీ రంగన్న పాల్గొన్నారు.

ఇనుగుర్తి : మండలంలోని చిన్న ముప్పారం ప్రాథమిక పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి అన్ని తరగతుల వారికి బోధించారు. హెచ్ఎంలు కదిరే ప్రభాకర్ విద్యార్థులందరినీ అభినందించారు. ఈ కార్యక్రమంలో డిఈఓగా అనుదీప్, ఎంఈఓగా సాయికుమార్, ప్రధానోపాధ్యాయులుగా రుత్విక్, ఉపాధ్యాయులుగా రక్షిత, అక్షిత, మల్లీశ్వరి, సౌమ్య, మేఘన, నాగ చైత్ర శివప్రియ, కృషిత, ఉమేష్ వైభవ్, పీఈటీలుగా నవీన్, రక్షిత, చందు, నవదీప్, శివమణి, జస్వంత్ వ్యవహరించారు.

ప్రభుత్వ పాఠశాలలో వీడ్కోలు కార్యక్రమం

బయ్యారం : మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలికల హైస్కూల్‌లో పదవ తరగతి విద్యార్థినీలకు 9వ తరగతి విద్యార్థినీలు వీడ్కోలు తెలిపారు. పదవ తరగతి పరీక్షల్లో అత్యధిక మార్కులు పొంది పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని హెచ్ఎం లక్షణ్ రావు కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసి చైర్మెన్ నాయిని శ్రీనివాస్ రెడ్డి, పెద్దిని వెంకటేశ్వర్లు, వార్డు మెంబర్ పోతుగంటి సుమన్, ప్రసాద్, బాలు నాయక్, ఉపాధ్యాయులు రమణ, గాయిత్రి, మంగమ్మ పద్మా అరుణ దేవి, జ్యోతి, ధనమ్మ, లావణ్య, పల్లవి తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి పనులను సద్వినియోగం చేసుకోవాలి

- ఎంపీడీవో ఎస్‌కె సిలార్ సాహెబ్

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్



గ్రామీణ ప్రాంత కూలీలు ఉపాధి హామీ పనులను సద్వినియోగం చేసుకోవాలని తొర్రూరు ఎంపీడీవో సిలార్ సాహెబ్ అన్నారు. మండలంలోని అమ్మాపురం గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను ఎంపీడీవో పరిశీలించారు. అనంతరం ఎంపీడీవో మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత నిరుపేద కూలీలు ప్రతి రోజు 272 రూపాయలు పడేవిధంగా పనులు చేయాలని, ఉపాధి హామీ పనులకు వచ్చే కూలీలు వారి వెంట సరియైన పనిముట్లు, తెచ్చుకొని నిర్దేశించిన కొలతల ప్రకారం పారదర్శకతతో పనులు చేయాలని ఆయన తెలిపారు. అనంతరం అమ్మాపురం గ్రామంలో ఏర్పాటు చేసిన నర్సరీని పరిశీలించారు. లక్ష్యానికి అనుగుణంగా మొక్కల పెరుగుదల చేపట్టాలని వేసవిలో ఉదయం, సాయంత్రం రెండు పూటలా మొక్కలకు నీళ్లుపోయాలని సూచించారు.

పెద్ద కిష్టాపురంలో వైద్య శిబిరం

నవతెలంగాణ-గార్ల



ప్రజలు విషజ్వరాల బారిన పడకుండా పారిశుధ్యం పట్ల తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వైద్య అధికారి వేణు మాధవ్ ప్రజలకు సూచించారు. మండలంలోని పెద్ద కిష్టాపురం ఎస్సీకాలనీలో మంగళవారం ప్రభుత్వ నోడల్ వైద్య అధికారి డాక్టర్ రాజ్ కుమార్ జాదవ్ ఆదేశాల మేరకు ముల్కనూరు పిహెచ్‌సి అధ్వర్యంలో వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా 60 మంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి 5 గురు జ్వర పండితుల నుండి రక్త నమూనాలు సేకరించి రోగులకు ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఇంటింటికీ తిరిగి ప్రజలకు పారిశుధ్యం పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వైద్య అధికారులు, సిబ్బంది సక్కుబాయి, రాధాకృష్ణ, శ్రీహరి, పద్మ, ఎఎన్‌యంలు, ఆశాలు పాల్గొన్నారు. నేడు పెద్ద కిష్టాపురంలో అయా పరిసర ప్రాంతాలకు చెందిన గ్రామ ప్రజలకు హెల్త్ క్యాంపును నిర్వహిస్తున్నామని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వ నోడల్ వైద్య అధికారి రాజ్‌కుమార్ జాదవ్ ఒక ప్రకటనలో ప్రజలను కోరారు.

రౌడీషీటర్లకు ఎస్సై మహేష్ కౌన్సిలింగ్

నవతెలంగాణ-పెద్దవంగర

ప్రజాశాంతికి విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్సై మహేష్ అన్నారు. జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఆదేశాల మేరకు మండల పరిధి రౌడీ షీటర్లకు మంగళవారం కౌన్సెలింగ్ నిర్వహించారు. రౌడీషీటర్లు సత్ప్రవర్తనతో మెలగాలన్నారు. రౌడీషీటర్లు నేరాలకు పాల్పడినా, ప్రోత్సహించినా కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. అసాంఘిక కార్యకలాపాలు కొనసాగించేవారిపై గట్టి నిఘా ఉంటుందని కౌన్సెలింగ్ చేశారు. సత్ప్రవర్తన కలిగినవారిపై రౌడీషీట్లను తొలగించడానికి ఉన్నతాధికారులకు నివేదిస్తామని వెల్లడించారు. మండలంలో శాంతి భద్రత పరిరక్షణకు ప్రజలు పోలీసులకు సహకరించాలన్నారు.

ఎస్సైని కలిసిన యువ కాంగ్రెస్ నేతలు

నవతెలంగాణ-నెల్లికుదురు

మండల ఎస్సై కనుకుల క్రాంతి కిరణ్‌ను మర్యాదపూర్వకంగా మంగళవారం కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపినట్లు యూత్ కాంగ్రెస్ మహబూబాబాద్ జిల్లా జనరల్ సెక్రటరీ శాగంటి సందీప్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యూత్ కాంగ్రెస్ జిల్లా జనరల్ సెక్రటరీగా ఉన్న తనకు యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు శివసేన రెడ్డి నియమక పత్రాన్ని అందజేసినట్లు తెలిపారు. ఈ మండల ప్రాంతంలో యూత్ కాంగ్రెస్ అభివృద్ధి కోసం కొన్ని కార్యక్రమాలను చేయాల్సి ఉంటుందని దానికి మీ వంతు సహాయ సహకారాలు అందించాలని కోరినట్లు తెలిపారు. జిల్లా, మండలాల్లో, గ్రామాల్లో యూత్ కాంగ్రెస్ అభివృద్ధి కోసం కార్యక్రమాలను త్వరలోనే చేపడతామన్నారు. వీరి వెంట యూత్ కాంగ్రెస్ మండలాధ్యక్షుడు గోగుల అశోక్ యాదవ్‌తో తదితరులు ఉన్నారు.

గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట : సురేష్

నవతెలంగాణ-పెద్దవంగర

గ్రామాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తున్నట్లు ఆ పార్టీ మండలాధ్యక్షుడు ముద్దసాని సురేష్ అన్నారు. మండలంలోని ఉప్పరగూడెం గ్రామంలో సీసీ రోడ్డు పనులను కాంగ్రెస్ సీనియర్ నాయకులు దుంపల కుమారస్వామి, వేముల వెంకన్నతో కలిసి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం రాష్ట్రంలో ప్రజాపాలన అందిస్తుందన్నారు. గ్రామాల్లోని అర్హులను గుర్తించి, ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి పథకాలను అందజేస్తామన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలన్నింటిని కాంగ్రెస్ ప్రభుత్వం కచ్చితంగా అమలు చేస్తుందని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో దుంపల ఉప్పలయ్య, దుంపల అశోక్, వేముల ప్రభాకర్, గ్రామ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ముసుకు కవిత, ముసుకు మల్లయ్య, వేముల యాకన్న, మాజీ సర్పంచ్ దుంపల రామానుజం, పెంతల సంజీవ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల భవిష్యత్తు మారినప్పుడే నిజమైన తెలంగాణ సాధ్యం

- ప్రముఖ కవి, గేయ రచయిత డాక్టర్ అందెశ్రీ

నవతెలంగాణ-తొర్రూరు



ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు ఎప్పుడైతే బంగారు భవిష్యత్తు ఎంచుకుంటారో, వారి తల్లిదండ్రుల కలలు నెరవేరుతాయో అప్పుడే నిజమైన తెలంగాణ రాష్ట్రం నిర్మాణంఅవుతుందని ప్రముఖ కవి, గేయ రచయిత డాక్టర్ అందెశ్రీ అన్నారు. మంగళవారం వందేమాతరం ఫౌండేషన్ అధ్వర్యంలో నితిన్ భవన్‌లో జరిగే 45 రోజుల పాటు 10వ తరగతి పరీక్షల అధ్యాయన శిబిరం ముగింపు సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ప్రభుత్వ బడులలోని విద్యార్థుల కోసం పాటుపడుతున్న వందేమాతరం ఫౌండేషన్ రవీంద్రకు అభినందనలు తెలిపారు.గత 20 సంవత్సరాలుగా 10వ తరగతి విద్యార్థులకొరకు మంచి మార్కుల లక్ష్యంగా శిబిరాలు నిర్వహిస్తున్నారని, గుడ్డ, కూడు, సంక్షేమ పథకాలు ఇవ్వడం వల్ల బంగారు తెలంగాణ సాధ్యం కాదాని, ఎప్పుడైతే ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు బంగారు భవిష్యత్తును ఎంచుకుంటారో వారి తల్లిదండ్రుల కళ నెరవేరుతుందో అప్పుడే బంగారు తెలంగాణ రాష్ట్రం నిర్మాణ మవుతుందని ఆయన తెలిపారు. చదివిన వాళ్ళ చదివినట్టుగా ఇతర దేశాలకు వెళ్లి స్థిరపడటంతో పాటు చదువుకున్న పాఠశాలను, పెరిగిన గ్రామాన్ని పట్టించుకుంటారో అప్పుడే ప్రభుత్వ పేద విద్యార్థుల జీవితాలు బాగు పడుతాయన్నారు. ప్రభుత్వాలు మారినా, అధికారులు మారినా విద్యార్థుల భవిషత్తుకి సమాధానం చెప్పలేక పోతున్నారని ఆయన అభిప్రాయపడ్డారు. అనంతరం తల్లిదండ్రులకు పాద పూజ చేయడం విద్యార్థికి సగటు మానవత్వాన్ని నింపడమేనని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నోడల్ అధికారి మహంకాళి బుచ్చయ్య, క్యాంప్ కోఆర్డినేటర్ శ్రీనివాస్, రాయపర్తి ఎంపీపీ అనిమిరెడ్డి, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రెండో విడత గొర్రెలు పంపిణీ చేయకుంటే ఉద్యమిస్తాం : బొల్లం అశోక్

నవతెలంగాణ-గార్ల

డీడీలు కట్టిన గొల్ల కురుమలకు రెండో విడత గొర్రెలు పంపిణీ చేయకుంటే కాంగ్రెస్ ప్రభుత్వంపై ఉద్యమిస్తామని గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్లం అశోక్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. మండలంలోని గోపాలపురం గ్రామంలో సొసైటీ అధ్యక్షులు వడ్డేపూడి మల్లయ్య అధ్యక్షతన మంగళవారం నిర్వహించిన గ్రామ సొసైటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. 2వ విడత గొర్రెల పంపిణీ కోసం గత సంవత్సరం గొల్ల కురుమలు డీడీలు కట్టి సంవత్సరం గడుస్తున్నప్పటికీ కూడా ఇప్పటివరకు ప్రభుత్వం స్పందించకపోవడం వెనుక ఉన్న అంతర్యం ఏంటని ప్రశ్నించారు. వడ్డీలు, బంగారం తాకట్టు పెట్టి ఒక్కొక్క గొర్ల కాపరి 43,750 రూపాయలు చొప్పున రాష్ట్ర వ్యాప్తంగా 80 వేల మంది డిడిలు కట్టి సంవత్సరాలుగా ఎదురు చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే ఎమ్మెల్యేలను, మంత్రులను, కలెక్టర్‌లను, పశుసంవర్ధక శాఖ జిల్లా అధికారులను కలిసి రెండో విడత గొర్రెల పంపిణీ వేగవంతం చేయాలని వినతి పత్రాలు అందజేసినట్లు పేర్కొన్నారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పొందుపరిచిన విధంగా 2 లక్షలకు గొర్రెల పంపిణీ పథకాన్ని పెంచి గొల్ల కురుమల అందరికీ గొర్రెలు పంపిణీ చేస్తామన్న హామీని నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జీఎంపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు ఇమ్మడి గోవింద్, నాయకులు జడల శీను, చీర్ల వెంకన్న, ఉపేందర్, మల్లయ్య లింగయ్య, శీను, కొండల్ తదితరులు పాల్గొన్నారు.



వనదేవతలను దర్శించుకున్న అడిషనల్ కలెక్టర్

నవతెలంగాణ - తాడ్వాయి



మేడారం సమ్మక్క- సారలమ్మ వనదేవతలను మంగళవారం జిల్లా అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) మహేందర్ జీ, స్థానిక తహసిల్దార్ తో కలిసి వనదేవతలను దర్శించుకున్నారు. వనదేవతలకు ఇష్టమైన పసుపు, కుంకుమ, చీరే, సారే సమర్పించి ప్రత్యేక మొక్కులు చెల్లించారు. ఎండోమెంట్ అధికారులు పూజారులు ఆలయ సాంప్రదాయాల ప్రకారం డోలు వాయిద్యాలతో ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో పూజారులు, ఎండోమెంట్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్లు పట్టివేత

9 మందిపై కేసు నమోదు

నవతెలంగాణ చిట్యాల



అక్రమంగా తరలిస్తున్న ఐదు ఇసుక ట్రాక్టర్లను పట్టుకొని 9 మంది పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై శ్రావణ్ కుమార్ తెలిపారు. మంగళవారం ఎస్సై తెలిపిన ప్రకారం మండలంలోని చైన్ పాక, అందుకు తండా, వెంచరామి, గ్రామ శివారులో పోలీస్ సిబ్బందితో తనిఖీ నిర్వహిస్తున్న క్రమంలో 5 ఇసుక ట్రాక్టర్లు ఎలాంటి అనుమతి పత్రాలు లేకుండా తరలిస్తున్నారని సమాచారం మేరకు వాటిని పట్టుకొని పరిశీలించగా అక్రమంగా తరలిస్తున్నారని తెలిసి ట్రాక్టర్లను స్వాధీన పరుచుకుని వివిధ గ్రామాలకు చెందిన డ్రైవర్ కం ఓనర్లపై తొమ్మిది మందిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సైతెలిపారు అక్రమ ఇసుక రవాణా చేస్తే చట్టపరమైన చెల్లెలు ఉంటాయని ఎస్ఐ హెచ్చరించారు.



ప్రెస్అకాడమీ చైర్మన్‌కు జిల్లా నాయకుల సన్మానం

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డిని టీయూడబ్ల్యూజే జిల్లా నాయకులు సన్మానించారు. మంగళవారం హైదరాబాద్‌లోని దేశోద్ధారక భవన్ లో టి యు డబ్ల్యూ జే రాష్ట్ర కమిటి అధ్యక్షులు విరాహత్ అలీ అధ్యక్షతన నిర్వహించిన ఎగ్జిక్యూటివ్ కమిటీ సమావేశానికి శ్రీనివాసరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు క్యాతం సతీష్ కుమార్ అధ్వర్యంలో జిల్లా కమిటీ సభ్యులు పుష్ప గుచ్ఛం అందించి శాలువా తో సన్మానించారు.

అనంతరం జిల్లాలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యల గురించి శ్రీనివాస్ రెడ్డి కి వివరించి, జితల్లాలో అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలను కేటాయించాలని, జర్నలిస్ట్ హెల్త్ కార్డులు వెంటనే అమలయ్యే విధంగా చూడాలని ,జర్నలిస్టుల పైన దాడులు జరగకుండా ఉండేందుకు ఒక ప్రత్యేక చట్టాన్ని తీసుకురావాలని కోరారు.తఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి సామంతుల శ్యామ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సామల శ్రీనివాస్ ,టెమ్జ్ జిల్లా అధ్యక్షుడు కొంకుల సాంబయ్య, బత్తుల మల్లేషం తదితరులు ఉన్నారు.



ఆర్ఎంపీలపై చర్యలు తీసుకోవాలి

డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఆత్మూరి శ్రీకాంత్

నవతెలంగాణ-భూపాలపల్లి

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలో నిబంధనలకు విరుద్ధంగా అర్హత లేకున్న వైద్యం చేస్తూ మెడికల్ షాప్ లను నడిపిస్తున్న ఆర్ఎంపీ ల పై చర్యలు తీసుకోవాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఆతుకూరి శ్రీకాంత్ కోరారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయంలో డిఎంహెచ్ఓ డాక్టర్ సిహెచ్ మధుసూదన్‌ను కలిసి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ... మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా నిబంధనలకు విరుద్ధంగా మెడికల్ రిజిష్టర్ బోర్డ్ లో రిజిస్ట్రేషన్ కాకుండానే చికిత్సలు చేస్తూ పేదల నుండి డబ్బులు దండుకుంటున్నారని ఆరోపించారు. సేవ చేయాల్సిన గొప్ప వత్తి నీ వ్యాపారం చేస్తూ ధనార్జనే ధ్యేయంగా కేంద్రాలు ఏర్పాటు చేసుకొని చికిత్స లు చేస్తున్నారని కొందరైతే లాబ్స్ నిర్వహిస్తున్నారని వారీ పై తక్షణమే విచారణచేసి క్రిమినల్ కేసులు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని కోరారు. సానుకూలంగా స్పందించిన డి ఎం హెచ్ ఓ పూర్తి విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. తఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా గర్ల్స్ కో కన్వీనర్ గడ్డం కవిత లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

పల్లె ప్రగతి పనులు పరిశీలించిన ఎంపీడీవో

నవతెలంగాణ-గణపురం



మండలంలోని బుద్ధారం గ్రామపంచాయతీ లోని పల్లె ప్రగతి పనులను మంగళవారం ఎంపీడీవో ఎల్. భాస్కర్ పరిశీలించారు. నర్సరీనీ సందర్శించి మొక్కల ఎదుగుదలను పరిశీలించారు. అనంతరం బహత్ పల్లె ప్రకతి వనం సందర్శించారు. అక్కడ రాళ్ళల్లో పెరిగిన చెట్లను చూసి అభినందించారు. ఇలానే ప్రకతి వనాన్ని నిర్వహించాలని సూచించారు. అనంతరం గ్రామపంచాయతీకి వచ్చి పల్లె ప్రగతి వర్క్స్ సంబంధించిన రికార్డ్స్,గ్రామపంచాయతీ రికార్డులను పరిశీలించారు. వారి వెంట పంచాయతీ కార్యదర్శి ముక్కెర హేమంత్, టైపిస్ట్ రమాకాంత్ రెడ్డి, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు ఉన్నారు.

పైపులైన్ నిర్మాణ పనులు ప్రారంభం

నవతెలంగాణ-మంగపేట



నూతన తాగు నీటి పైపు లైన్ నిర్మాణ పనులను మంగళవారం మండలంలోని బోర్ నర్సాపురం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు మైల జయరామ్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా వేసవిలో బోర్ నర్సాపురం గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న తీవ్ర తాగు నీటి ఎద్దడి సమస్యను మంత్రి సీతక్క దష్టికి తీసుకు వెళ్లగా వెంటనే స్పందించి ఎంపిడిఓ నిధుల నుండి రెండు లక్షల యాభై వేల రూపాయలను పైపు లైను పనులను కోసం మంజూరు చేయించినట్లు తెలిపారు. అందులో భాగంగానే మంగళవారం పైపు లైన్ పనులను ప్రారంభించినట్లు జయరామ్ రెడ్డి వెల్లడించారు. ఈ కార్యక్రమం లోపంచాయతీ కార్యదర్శి రాజ్యలక్ష్మి, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

అంగన్ వాడిల్లో పోషణ వారోత్సవాలు

నవతెలంగాణ-మల్హర్‌రావు



పోషణ పక్వాడ్ వారోత్సవాల్లో భాగంగా మండలంలోని కొయ్యూర్ గ్రామంలోని అంగన్‌వాడి కేంద్రాల్లో పోషన్ పక్వాడ్ కార్యక్రమాన్ని వ సిడిపిఓ రాధిక ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 3 సంవత్సరాల నుంచి 5 సంవత్సరాల లోపు పిల్లలందరిని అంగన్ కేంద్రాల్లో చేర్పించాలని కోరారు. శిశువు పుట్టగానే ముర్రుపాలు పట్టిస్తే పోషకాలు అందుతాయన్నారు.6 నెలల వరకు తల్లిపాలు మాత్రమే పట్టించాలని సూచించారు.ఆరు నెలలు దాటిన వెంటనే తల్లిపాలతోపాటు అంగన్ వాడిల్లో అందించే బాలామతం,గుడ్లు పెట్టాలని,దీంతో చిన్నారులకు పోషకాలు అంది శారీరకంగా ఎదుగుదల,చదువుల్లో రాణించదానికి దోహదపడుతుందన్నారు. తపోషణ పక్వాడ్ లో భాగంగా ప్రభుత్వం అంగన్ వాడిల్లో అందిస్తున్న పోషకాహారాలను వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ప్రసాద్, అంగన్ వాడి టీచర్లు,ఆయాలు పాల్గొన్నారు.

ఆస్తి పన్నుపై ఆఫర్...



90 శాతం వడ్డీ మాఫీ..
ఈనెల 31వరకు అవకాశం
వంద శాతం వసూళ్లకు కార్యాచరణ
అవగాహన కల్పిస్తున్న మున్సిపల్ అధికారులు

నవతెలంగాణ-భూపాలపల్లి

మున్సిపాలిటీల్లో ఆస్తిపన్ను బకాయిదారులకు ప్రభుత్వం ఆఫర్ ప్రకటించింది. ఈనెల 31వ తేదీ నాటికి పూర్తిగా చెల్లిస్తే 90 శాతం వడ్డీ మాఫీ కానుంది. వన్ టైం సెటిల్మెంట్ (ఓటీ ఎస్) కింద ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో భూపాలపల్లి మున్సిపాలిటీల్లో 30 వార్డులలో సుమారు 12,326 కుటుంబాలకు ప్రయోజనం చేకూరనుంది. ఈ క్రమంలోనే మున్సిపల్ అధికారులు వార్డులలో ఇంటింటికి తిరుగుతూ ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు.

మున్సిపాలిటీలో బకాయి... వసూలు

భూపాలపల్లి మున్సిపాలిటీల్లో 30 వార్డులలో సుమారు 12,326 ఉన్నాయి. గత సంవత్సరం 7 కోట్ల 23 లక్షల 97వేలు బకాయి ఉండగా గత సంవత్సరం ఏప్రిల్ 1 నుండి ఈనెల 11వ తేదీ వరకు నాలుగు కోట్ల 80 లక్షల 4వేల రూపాయలను వసూలు చేశారు.

ఏరియా సింగరేణిలో...

భూపాలపల్లి సింగరేణి ఆధ్వర్యంలో 343 ఆస్తులు ఉన్నాయి. గత సంవత్సరం3 కోట్ల 82 లక్షల23వేల బకాయి ఉండగా ఇప్పటివరకు 58 లక్షల రూపాయలను చెల్లించారు. సుమారు 98 లక్షలు బకాయి ఉంది. ఇదిలా ఉంటే ఆర్టీసీ 11 లక్షలు, జిల్లా అటవీ శాఖ 9 లక్షలు బకాయి ఉంది.

లక్ష్యం.. వంద శాతం...

2023 - 24 ఆర్థిక సంవత్సరానికి గాను భూపాలపల్లి మున్సిపాలిటీలో ఏడు కోట్ల 23 లక్షల 97 వేల ఆస్తిపన్ను వసూలు కావల్సి ఉంది. ఏటేటా పేరుకుపోతున్న బకాయిలు.. మున్సిపాలిటీలకు ఇబ్బందికరంగా మారాయి. ఈ క్రమంలో మొండి బకాయిల వసూ ళ్లపై మున్సిపల్ శాఖ ప్రత్యేక దష్టి సారించింది. ప్రభుత్వం ప్రకటించిన 90 శాతం వడ్డీ మాఫీని ప్రజలు సద్వినియోగం చేసుకునేలా మున్సిపల్ అధికారులు ప్రత్యేక కార్యాచరణ రూపొందించారు. ఆస్తిపన్ను వడ్డీ రాయితీపై మెసేజ్ లు, అవగాహన, చైతన్య సదస్సుల ద్వారా విస్తత ప్రచారం కల్పిం చాలని నిర్ణయించారు. ఈనెల 31వ తేదీ వరకు వరకు బకాయిదారులు పన్ను చెల్లించి 90 శాతం రాయితీ పొందాలని, మున్సిపాలిటీల అభివృద్ధికి సహకరించాలని కోరుతున్నారు.

సద్వినియోగం చేసుకోవాలి : తాళ్ల పల్లి రాజేశ్వర్ మున్సిపల్ కమీషనర్, భూపాలపల్లి



ఆస్తిపన్నుపై 90 శాతం వడ్డీ మాఫీ చేస్తూ ప్రభుత్వం ప్రత్యేక జీఓ జారీ చేసింది. ఇప్పటి వరకు ఆస్తి పన్ను చెల్లించని వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసు కోవాలి. భూపాలపల్లి మున్సిపాలిటీ అభివృద్ధి పై ప్రత్యేక దృష్టి సారించాం. వంద శాతం పన్ను వసూలుకు స్పెష ల్ డ్రైవ్ చేపట్టడంతోపాటు కార్యాచరణ రూపొందించి అమలు చేస్తున్నాం. ప్రతి ఒక్కరూ ఆస్తి పన్ను చెల్లించి పట్టణ అభివృద్ధికి సహకరించాలి.

నాణ్యమైన పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం

జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి.

నవతెలంగాణ-ములుగు



నాణ్యమైన పౌష్టికాహారం తీసుకోవడం వల్ల తల్లులు గర్భవతులు సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. మంగళవారం పోషణ పక్షంలో భాగంగా కన్నాయిగుడెం మండలం చింతగుడెం గ్రామం లోని అంగన్వాడీ కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి హాజరయ్యారు.

ఈ సందర్భంగా కలెక్టర్ తల్లుల ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. అంగన్వాడి కేంద్రాలు లభ్యమయ్యే మంచి పోషకాహారం ను సద్వినియోగం చేసుకోవాలన్నారు.తల్లి గర్భం నుంచి మొదలుకొని బిడ్డకు రెండు సంత్సరాలు వచ్చేవరకు మంచి పోషకాహారం తీసుకోని ఆరోగ్యంగా ఉండాలని అన్నారు. అంగన్వాడి కేంద్రంలో కిచెన్ గార్డెన్ పెంచుకోవాలని సూచించారు. అదనపు కలెక్టర్ స్థానిక సంస్థల శ్రీజ ప్రి స్కూల్ పిల్లలకు అందించే పుస్తకాలను, ఆట వస్తువులను పరిశీలించారు. అంగన్వాడి కేంద్రంలో ఎర్పాటు చేసిన చిరుధాన్యాల పదర్శనను కలెక్టర్ తిలకించారు. అనంతరం ఆరోగ్యవంతమైన పిల్లలకు కలెక్టర్ ప్రశాంశపత్రలను అందచేశారు.

తాగునీటి సరఫరా పై కలెక్టర్ సమీక్ష

తాగునీటి సరఫరా కన్నాయిగూడెం మండల కేంద్రంలో మండల స్థాయి సమీక్ష సమావేశం నకు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, అదనపు కలెక్టర్ లోకల్ బాడీ పి. శ్రీజ హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆర్ డబ్లు ఎస్, మిషన్ భగీరథ, పంచాయితి సెక్రటరీ, ఈజీఎస్, మెడికల్ అండ్ హెల్త్ సిబ్బంది తొ మండలంలోని సమస్యల గురించి ఆరా తీశారు. రాబోయే కాలంలో త్రాగునీటి సరఫరా కొరత లేకుండా యాక్షన్ ప్లాన్ తయారు చేసు కోవాలని అధికారులను ఆదేశించారు. మండలంలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని శాఖల సిబ్బంది సమన్వయం తొ పని చేయాలని కలెక్టర్ సూచించారుజ ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమాధికారి స్వర్ణలత లెనిన్, ఆర్ డబ్లు ఎస్ ఎస్ ఈ మల్లేశం, సిడిపిఓ హేమలత, మండల ప్రత్యేకాధికారి ఏపిడి వెంకట నారాయణ, తహశీల్దార్ సలీం, ఎంపిడిఓ అనిత, పోషణ అభియాన్ కోఆర్డినేటర్ ఇమ్మనుయెల్ ఏ డబ్లుటి సుజాత, సాధన , రాణి, తదితరులు పాల్గొన్నారు.

పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు అధికార యంత్రాంగం సన్నద్ధం కావాలి

రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్

నవతెలంగాణ-భూపాలపల్లి



రాబోయే పార్లమెంట్ ఎన్నికలను ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం సజావుగా నిర్వహించేందుకు అధికార యంత్రాంగం సన్నద్ధం కావాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ తెలిపారు. స్వీప్ కార్యక్రమాల నిర్వహణ, పెండింగ్ ఫారం 6, 7, 8 దరఖాస్తులు వంటి పలు అంశాలపై రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ మంగళవారం అన్ని జిల్లాల కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కు జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా సమీకత జిల్లా కలెక్టరేట్ నుంచి పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో ఓటరు జాబితా సవరణ, పోలింగ్ కేంద్రాలు, కౌంటింగ్ ఏర్పాట్లు, ఈవీఎం యంత్రాలు, నామినేషన్ల ప్రక్రియ పోలింగ్ సిబ్బంది శిక్షణ, పోస్టల్ బ్యాలెట్, స్వీప్ కార్యక్రమాలు నిర్వహణ తదితర అన్ని అంశాలతో కూడిన ప్రణాళిక రూపొందించాలని అన్నారు.

ఓటరు జాబితా సవరణ కార్యక్రమంలో భాగంగా పెండింగ్ దరఖాస్తులను ఎన్నికల కమీషన్ మార్గదర్శకాల ప్రకారం పరిష్కరించాలని సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించాలని, ఓటు హక్కు కలిగిన ప్రతి ఓటరు ఓటు హక్కు వినియోగంపై స్వీప్ కార్యక్రమాలు పెద్ద ఎత్తున చేపట్టాలని అన్నారు. జిల్లాలోని ప్రతి పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించి అవసరమైన కనీస మౌలిక సదుపాయాలు పరిశీలించాలని అన్నారు. ఓటర్ జాబితా సవరణలో భాగంగా మరణించిన వ్యక్తులు, ఇతర ప్రాంతాలకు శాశ్వతంగా తరలి వెళ్లిన వారి ఓటు వివరాలు నిబంధనల ప్రకారం తొలగించుట, మార్పులు చేర్పులు చేపట్టాలని అన్నారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ప్రతి పోలింగ్ కేంద్రం పరిధిలో దివ్యాంగులను మ్యాపింగ్ చేసి పోలింగ్ రోజున వారికి అవసరమైన ఉచిత రవాణా సౌకర్యం కల్పించాలని చెప్పారు. నామినేషన్ దాఖలుకు ఏర్పాట్లు పక్కాగా చేసుకోవాలని అన్నారు. ఓటు ప్రాముఖ్యత ప్రజలకు చేరే విధంగా వినూత్న రీతిలో కార్యక్రమాలను చేపట్టాలని, వివిధ వర్గాలకు చెందిన వారిని తప్పనిసరిగా ఓటింగ్ లో పాల్గొనేలా ప్రత్యేక కార్యాచరణ తీసుకోవాలని ఆయన సూచించారు. జిల్లాలో నిర్వహిస్తున్న ఓటర్ అవగాహన కార్యక్రమాల గురించి ఎప్పటి కప్పుడు సామాజిక మాధ్యమాల్లో ఎలక్ట్రానిక్, ప్రింట్ మీడియాలలో ప్రచారం కల్పించాలని అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్సు అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పోలింగ్ విధులు నిర్వహణకు సిబ్బంది పూర్తి డేటా అందచేసినట్లు ధ్రువీకరణ ఇవ్వాలని చెప్పారు. పెండింగ్ ఉన్న 624 ఫారం 6, 7, 8 లను సత్వరమే విచారణ నిర్వహించి పూర్తి చేయాలని చెప్పారు. ఫారం 6 ద్వారా ఓటు హక్కు నమోదుకు దరఖాస్తు చేసిన ప్రభుత్వ సిబ్బంది ఎపిక్ కార్డు నంబర్ అందచేయాలని చెప్పారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, సిపిఓ శామ్యూల్, డిపిఆర్వో శ్రీనివాసరావు, మత్స్య శాఖ అధికారి అవినాష్, ఆర్డిఓ మంగిలాల్ తదితరులు పాల్గొన్నారు.

చెంచుకాలనీ వాసులకు ఇందిరమ్మ ఇండ్లు నిర్మిస్తాం

మండల పార్టీ అధ్యక్షులు గూట్ల తిరుపతి..

నవతెలంగాణ-చిట్యాల



చెంచుకాలనీ వాసులకు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామని మండల పార్టీ అధ్యక్షులు గూట్ల తిరుపతి అన్నారు. మంగళవారం మండలంలోని లక్ష్మీపురం తండా గ్రామ శివారులోని చెంచు కాలనీకి ఎమ్మెల్యే ఆదేశాల మేరకు తమ నాయకులతో కలిసి సందర్శించారు. ప్రజల దీనస్థితిగతులను స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావుకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెంచు కుటుంబాలను నాయకులు ఓట్ల కోసమే వాడుకుంటున్నారని, ఇప్పటివరకు ఎలాంటి ప్రభుత్వ పథకాలు వారికి అందలేదన్నారు. మంచినీటి సరఫరా మొత్తం లేదని పంట చేలో ఉన్న వ్యవసాయ బావుల వద్దకు వెళ్లి నీరు తెచ్చుకుంటున్నామని తెలిపారు. ప్రభుత్వం మమ్మల్ని ఆదుకొని మాకు పక్కా గహాలు నిర్మించాలని,మౌలిక సౌకర్యాలు కల్పించాలని వారు వేడుకొన్నారు. గత ప్రభుత్వం తమకు పక్కా గహాలు నిర్మిస్తానని హామీలు ఇచ్చారే కానీ మాకు ఎలాంటి సౌకర్యాలు కల్పించలేదని ఆవేదన వ్యక్తం చేసారు. వారి పరిస్థితులను, జీవన విధానాన్ని భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు కి ఫోన్లో సమాచారాన్ని అందించారు. వెంటనే ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి అక్కడ నివసిస్తున్నా 14 కుటుంబాలకు మొదటి విడతలోనే వారికి 14 ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామని హామీ ఇవ్వడం జరిగిందని పేర్కొన్నారు. రెండు లేదా మూడు రోజులలో కాలనికి వచ్చి సందర్శించి ఇండ్ల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభిస్తామని తెలిపారు. అలాగే అక్కడి ప్రజల మౌలిక వసతుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహిస్తానని అన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి గడ్డం కొమరయ్య, మండల పార్టీ ఉపాధ్యక్షులు బండి భగవాన్, మాజీ సర్పంచ్ లు ఎర్రబెల్లి భద్రయ్య పట్టేం శంకర్ జవహర్ లాల్, నాయకలక్ష్మీపురం తండా యూత్ నాయకుడు ప్రకాష్ నాయకులు గట్టు రాజు, లావుడ్య రవీందర్ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



వ్యాధి నివారణకు సరైన చర్యలు

జిల్లా వైద్యాధికారి అలెం అప్పయ్య

నవతెలంగాణ-వాజేడు

గుమ్మడి దొడ్డి గ్రామం లో కీళ్ల నొప్పులు, కాళ్ళ వాపులతో వస్తున్న జ్వరాలతో ఎలాంటి ప్రాణ హాని లేదని, వేసవికాలంలో వైరస్ ల ప్రమాదం ఎక్కువ వుంటుందని, అందువలన వ్యాధి నివారణకు సమయం పడుతుందని,జ్వర పిడితుల తో పాటు కుటుంబం లో మరొకరికి రాకుండా కుటుంబ సభ్యులందరికి ముందస్తుగా చర్యలో భాగంగా వ్యాధికి సంబంధిత మందులు పంపిణీ చేసి, వ్యాధి నివారణ చేసేలా చర్యలు తీసుకుంటామని జిల్లా వైద్యాధికారి అలెం అప్పయ్య అన్నారు. జ్వరం తో వున్న వ్యక్తులకు దూరంగా వుండి, మాస్కులు ధరించాలని,ప్రతి ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, గుమ్మడి దొడ్డి గ్రామస్తులు జ్వరాలు తగ్గుముఖం పట్టిందని,ఎవరు భయందోళనకు గురికావొద్దని పత్రికా ముఖంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాస రావు, వాజేడు పేరూరు వైద్యాధికారులు కొమరం మహేందర్, అభినవ్, రాహిల్, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు,పాల్గొన్నారు.

బాలల హక్కుల రక్షణకు కృషి చేయాలి

డీసీపీయూ కౌన్సిలర్ శైలజ

నవతెలంగాణ-భూపాలపల్లి

బాలల హక్కుల రక్షణకు ప్రతి ఒక్కరు కషి చేయాలని జిల్లా బాలల సంరక్షణ విభాగం కౌన్సిలర్ శైలజ, చైల్డ్ హెల్ప్ లైన్ కేస్ వర్కర్ కళావతి అన్నారు. మంగళవారం భూపాలపల్లి మండలం కొత్తపల్లి గ్రామంలో ఐసీడీఎస్ సూపర్వైజర్ సునీత ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పోషన్ పఖ్వాడా కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడుతూ... 18 సంవత్సరాల లోపు బాలలకు ఎలాంటి సమస్య వచ్చినా చైల్డ్ హెల్ప్ లైన్ 1098 కు సమాచారం ఇవ్వాలన్నారు. 24 గంటలు బాలలకు అందుబాటులో ఉండి సేవలందిస్తామని అన్నారు. బాలలకు చదువు, మంచి పోషకాహారం తో పాటు తల్లిదండ్రులు సమాజ విలువలు నేర్పాలని అన్నారు. 6 సంవత్సరాల లోపు బాలలు తప్పనిసరిగా బాలామతం తీసుకునేలా తల్లిదండ్రులు చూడాలన్నారు. బాల్య వివాహాలు, బాల కార్మికులు, భిక్షాటన చేస్తున్న బాలలు, అనాధ బాలల వివరాలు అందిస్తే వారిని రక్షించి వారికి అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. ఈ సందర్భంగా ఆడ పిల్లలను రక్షిస్తామని చదివిస్తామని మహిళలతో ప్రతిజ్ఞ చేపించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు విలాస రాణి, ఇందిర తదితరులు పాల్గొన్నారు.త

రేపు ఉచిత కంటి పరీక్షా శిబిరం

నవతెలంగాణ-కోల్‌బెల్ట్

సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శరత్ మాక్స్ విజన్ హన్మకొండ వారి సౌజన్యంతో గురువారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ఉచిత కంటి పరీక్షా శిబిరం నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం అధ్యక్ష , ప్రధాన కార్యదర్శులు గుండేటి సమ్మయ్య గిట్ల రాజిరెడ్డిలు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉచిత కంటి పరీక్షా శిబిరం జిల్లా కేంద్రంలోని రెడ్డి కాలనీ టీబీజీకేస్ ఆఫీస్ ఎదురుగా గల వినాయక మండపంలో నిర్వహించబడునని, ఈ శిబిరాన్ని జిల్లా కేంద్రం, పరిసర ప్రాంతాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

విద్యార్థి దశనుండే సేవా దృక్పథాన్ని అలవర్చుకోవాలి

నవతెలంగాణ-మహాదేవ్‌పూర్

విద్యార్థి దశనుండే సేవా దృక్పథాన్ని అలవరచుకోవాలని కార్యక్రమాన్ని డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ అన్నారు. మండల కేంద్రంలోని సూరారం ప్రభుత్వ పాఠశాలలో జాతీయ సేవా పథకాన్ని సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశలో నేర్చుకున్న ప్రతి విషయం జీవితంలో ఏదో ఒక సందర్భంలో పనికి వస్తుందని విద్యార్థులు ఈ అవకాశాన్ని తమ అనుకూలంగా మార్చుకొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు కార్యక్రమంలో ఎంపీఓ ప్రసాద్, డిఎల్ పిఓ వీరభద్రయ్య, ఎంపిటిసి తిరుమల ప్రతాప్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు పురుషోత్తంరెడ్డి, ఎర్రయ్య గ్రామ కార్యదర్శి అంజలి పాల్గొన్నారు.

